

ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS


మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | గురువారం 24-09-2026 | సంపుటి - 31 | సంచిక - 122 | రూ : 4 | పేజీలు: 8

కోల్ ఇండియా బొగ్గు
కొనుగోలు చేయండి



- దసరాలోపు యాదాద్రి థర్మల్ కేంద్రంలో పూర్తిస్థాయిలో విద్యుదుత్పత్తి జరగాలి
- సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్: రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న విద్యుత్ అవసరాల దృష్ట్యా మహానది కోల్‌ఫీల్డ్స్, కోల్ ఇండియా గనుల నుంచి బొగ్గు కొనుగోలుకు చర్యలు ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై తక్షణమే కేంద్ర బొగ్గు, గనుల శాఖ తరువాయి 2లో



పది నెలల్లో ‘మారేళ్లపాడు’ను పూర్తి చేశాం

మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు

2లో



కర్ణాటక స్నేహహస్తం

ఆలమట్టి నుంచి నీటి విడుదలకు అంగీకారం డీకే శివకుమార్‌కు రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు


హైదరాబాద్: తెలంగాణకు కర్ణాటక స్నేహహస్తం అందించింది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి ఆలమట్టి నుంచి నీటి విడుదలకు అంగీకరించింది. తెలంగాణ ప్రతినిధి బృందంతో బుధవారం మరోసారి చర్చలు జరిపిన కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ దశలవారీగా నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలమట్టి కింద పది రోజులపాటు వారబందీని అమలు చేసి నీటిని విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నారని రాష్ట్ర ప్రతినిధుల బృందంలోని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. బుధవారం నుంచే నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని సూచించారని చెప్పారు. కర్ణాటక నిర్ణయం రెండు రాష్ట్రాల మధ్య స్నేహానికి, సోదరభావానికి నిదర్శనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. డీకే శివకుమార్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే కర్ణాటక శాసనసభ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఆ ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదని తరువాయి 2లో

రూ.20కే ఫుడ్ టెస్ట్
హర్యానాలో కల్తీకి చెక్!



- హర్యానాలో అందుబాటులోకి మొబైల్ ఫుడ్ టెస్టింగ్ వ్యాన్లు
- కేవలం రూ.20 రుసుముతో ఆహార కల్తీ పరీక్షలు
- 10 నుంచి 12 నిమిషాల్లోనే ప్రాథమిక ఫలితాలు వెల్లడి
- ఎఫ్ఎస్ఎస్ఏఐ అందించిన ఐదు సంచార ప్రయోగశాలలతో తనిఖీలు
- ప్రజల్లో ఆహార భద్రతపై అవగాహన పెంచడమే లక్ష్యం

ఆహార కల్తీని అరికట్టేందుకు, ప్రజలకు సురక్షితమైన తరువాయి 2లో



భారీ వర్షా నికి దెబ్బతిన్న చార్మినార్..
ఊడిపడిన ప్లాస్టరింగ్

- హైదరాబాద్‌లో భారీ వర్షా ల కారణంగా చార్మినార్‌కు స్వల్ప నష్టం
- లాడ్ బజార్ వైపు ఉన్న మినార్ ప్లాస్టరింగ్ పెచ్చులు ఊడిపడిన వైనం
- మరమ్మతుల కోసం ఇప్పటికే టెండర్ ప్రక్రియలో ఉందని ఏఎస్ఐ వెల్లడి
- శనివారం వరకు భారీ వర్ష సూచనతో అప్రమత్తమైన అధికారులు

భాగ్యనగరంలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో చారిత్రక కట్టడం చార్మినార్ స్వల్పంగా దెబ్బతింది. మంగళవారం రాత్రి పాతబస్తీలో సుమారు అరగంట పాటు కురిసిన తరువాయి 2లో

గణేశ్ నిమజ్జనం
25న సెలవు.. భారీ బందోబస్తు

- ఏఐ టెక్నాలజీ, డ్రోన్లతో నిమజ్జన ప్రక్రియపై ప్రత్యేక నిఘా
- నిమజ్జనం రోజు నగరంలోకి ప్రైవేట్ బస్సులు, లారీలకు అనుమతి నో
- డీజేలు, అసభ్య నృత్యాలపై కఠిన చర్యలని సీపీ హెచ్చరిక

హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 25వ తేదీన (శుక్రవారం) జీహెచ్ఎంసీ పరిధిలో సాధారణ సెలవు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు, నిమజ్జనోత్సవాలను తరువాయి 2లో





వందే భారత్‌లో మంటలు..
విజయవాడలో నిలిపివేత

- నర్సాపూర్-చెన్నై వందే భారత్ రైలులో స్వల్ప అగ్నిప్రమాదం
- విజయవాడ సమీపంలో కోచ్ చక్రాల మధ్య చెలరేగిన మంటలు
- పొగలు వ్యాపించడంతో ప్రయాణికుల తీవ్ర ఆందోళన
- ప్రయాణికులంతా సురక్షితం, ఊపిరి పీల్చుకున్న అధికారులు
- మరో రైలులో ప్రయాణికులను చెన్నైకి పంపేందుకు ఏర్పాట్లు

2లో

H1B ఫ్రాడ్ దర్యాప్తు వేగవంతం..
ఐటీ వర్గాల్లో ఆందోళన

- H-1B వీసాల్లో 20 బిలియన్ డాలర్ల భారీ మోసం జరిగిందన్న అమెరికా
- తమ దర్యాప్తులో ఈ విషయం వెల్లడైందని, అరెస్టులు తప్పవని హెచ్చరిక
- కాగ్నిజెంట్, క్లౌడెరా వంటి కంపెనీల PERM ఫైలింగ్‌లపై ఇప్పటికే సస్పెన్షన్
- H-1B నిబంధనలను కఠినతరం చేస్తూ అధ్యక్షుడు ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్
- అమెరికా చర్యలతో భారతీయ టెక్కీలు, ఐటీ కంపెనీల్లో తీవ్ర ఆందోళన



“భారత పాస్‌పోర్ట్‌పై
హైదరాబాదీ తీవ్ర నిరాశ.. కారణమిదే!

- ఇండియన్ పాస్‌పోర్ట్ ‘పూర్తిగా నిరర్థకమైనది’ అంటూ వ్యాఖ్య
- వీసా కోసం రోజుల తరబడి నిరీక్షణ, వేల పత్రాలు ఇవ్వాలంటూ అసహనం
- కోటి రూపాయల వరకు పన్ను కట్టినా ప్రయోజనం లేదని ఆవేదన
- సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు, మొదలైన విస్తృత చర్చ



‘భారత పాస్‌పోర్ట్ పరమ చెత్తది’ అంటూ హైదరాబాద్‌కు చెందిన ఒక యువ పారిశ్రామికవేత్త చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద దుమారం రేపుతున్నాయి. అధిక పన్నులు చెల్లిస్తున్నా అందుకు తగిన ప్రయోజనాలు అందడం లేదంటూ ఆయన తన ఆవేదనను వ్యక్తం చేశారు. CozyFarms.in తరువాయి 2లో

పది నెలల్లో 'మారేళ్లపాడు'ను పూర్తి చేశాం

అశ్వాపురం: పదేళ్లుగా ఆగిపోయిన మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను ప్రారంభించిన పది నెలల్లో పూర్తి చేశామని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇక సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసుకుంటే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కరవును జయించవచ్చన్నారు. రూ.610 కోట్ల అంచనాతో చేపట్టిన మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం తొలి విడత ద్వారా 4 వేల ఎకరాలకు పైగా నీళ్లు అందుతాయని, తుది విడత పూర్తి చేస్తే 22 వేల ఎకరాలకు పైగా పంటలు పండించుకోవచ్చని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో నిర్మించిన మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని వారు బుధవారం ప్రారంభించారు. అనంతరం గొందిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో పొంగులేటి మాట్లాడుతూ ''రైతును రాజును చేస్తామని చెప్పాం. దానికి కట్టుబడి రుణమాఫీ, మద్దతు ధరతోపాటు అన్ని రకాలుగా అండగా ఉంటున్నాం. ప్రస్తుతం మారేళ్లపాడు తొలి విడత ప్రారంభించాం. గత ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టు డిజైన్లు మార్చి రూ.వేల కోట్లు సంపాదించుకున్నారు. ప్రాజెక్టును మాత్రం అసంపూర్తిగా వదిలేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటిని పూర్తి చేస్తున్నాం'' అని అన్నారు.

*** ఆర్థిక పరిస్థితి సహకరించకున్నా సీఎం నిధులిచ్చారు: తుమ్మల**

ఎన్నో ఏళ్లుగా కలలు కన్న తుమ్మల చెరువుకు తన చేతుల మీద]గా నీళ్లు ఇప్పించే అవకాశం కలిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. 'నేను నీటిపారుదలశాఖ మంత్రిగా ఉన్నప్పటి నుంచి ఈ ప్రాజెక్టు గురించి చెబుతున్నారు. రెవెన్యూ, నీటిపారుదలశాఖ మంత్రితో కలిసి ఈ విషయాన్ని సీఎం వద్ద ప్రస్తావించాం. ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోయినా ఆయన నిధులు మంజూరు చేశారు. కరవు నేపథ్యంలో నీరు, విద్యుత్తును జాగ్రత్తగా వాడుకోవాలి' అని సూచించారు.

రూ.20కే ఫుడ్ టెస్ట్
హర్యానాలో కల్తీకి చెక్!

ఆహార కల్తీని అరికట్టేందుకు, ప్రజలకు సురక్షితమైన ఆహారాన్ని అందించేందుకు హర్యానా ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కేవలం రూ.20 నామమాత్రపు రుసుముతో, 1012 నిమిషాల్లోనే ఆహార పదార్థాల కల్తీని ప్రాథమికంగా గుర్తించే మొబైల్ ల్యాబొరేటరీలను అందుబాటులోకి తెచ్చింది. ఈ సంచార ప్రయోగశాలల ద్వారా ప్రజలు తాము రోజూ వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను సులభంగా, వేగంగా పరీక్షించుకునే వీలు కల్పించింది. ఈ కార్యక్రమం కోసం భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) అందించిన ఐదు మొబైల్ ఫుడ్ సేఫ్టీ ల్యాబొరేటరీలను (వ్యాన్లను) రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపెట్టారు. ఈ వ్యాన్లు రొటేషన్ పద్ధతిలో మార్కెట్లు, బస్టాండ్లు, పాఠశాలలు, కళాశాలలు వంటి జనసమ్మర్దం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో సేవలు అందిస్తాయి. ప్రజలు తమ ఇళ్లలో వాడే పాలు, మసాలాలు, పప్పులు, వంట నూనెలు, ఇతర నిత్యావసర ఆహార పదార్థాల శాంపిళ్లను ఈ వ్యాన్ల వద్దకు తీసుకొచ్చి పరీక్షించుకోవచ్చు. ఈ వ్యాన్లలో ఉండే ఫుడ్ సేఫ్టీ అధికారులు అక్కడికక్కడే ప్రాథమిక పరీక్షలు నిర్వహించి నిమిషాల్లోనే ఫలితాలను వెల్లడిస్తారు. అంతేకాకుండా, అధికారులు కూడా మార్కెట్లలోని దుకాణాల నుంచి అప్పుడప్పుడు శాంపిళ్లను సేకరించి తనిఖీలు చేస్తారు. ప్రాథమిక పరీక్షలో శాంపిల్ కల్తీ అయినట్లు తేలినా లేదా అనుమానాస్పదంగా కనిపించినా, దానిని పూర్తిస్థాయి విశ్లేషణ కోసం పంపి, ఆహార భద్రతా నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.. సామాన్య ప్రజలకు సైతం ఆహార కల్తీ పరీక్షలను సులభంగా అందుబాటులోకి తీసుకురావడమేనని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి సుమితా మిశ్రా తెలిపారు. జాతరలు, పండుగల సమయాల్లో కల్తీని అరికట్టేందుకు ఈ వ్యాన్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె వివరించారు. కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా ఆహార భద్రత, ప్యాకెట్లపై ఉండే న్యూట్రిషన్ లేబుల్స్, పరిశుభ్రత వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను కూడా ఈ మొబైల్ యూనిట్లు నిర్వహిస్తాయని ఆమె పేర్కొన్నారు.

"భారత పాస్‌పోర్ట్‌పై
హైదరాబాదీ తీవ్ర నిరాశ.. కారణమిదే!

'భారత పాస్‌పోర్ట్ పరమ చెత్తది' అంటూ హైదరాబాద్‌కు చెందిన ఒక యువ పారిశ్రామికవేత్త చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద దుమారం రేపుతున్నాయి. అధిక పన్నులు చెల్లిస్తున్నా అందుకు తగిన ప్రయోజనాలు అందడం లేదంటూ ఆయన తన ఆవేదనను వ్యక్తం చేశారు. Cozy Farms.in వ్యవస్థాపకుడైన జితేంద్ర (Jitendra Emmani) 'ఎక్స్' వేదికగా చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం విస్తృతంగా చర్చనీయాంశంగా మారింది. విదేశీ ప్రయాణాల కోసం భారత పాస్‌పోర్ట్ హోల్డర్లు పడుతున్న ఇబ్బందులను జితేంద్ర తన పోస్ట్‌లో ప్రస్తావించారు. "మంచి దేశాలకు వెళ్లాలంటే వీసా కోసం రోజుల తరబడి ఎదురుచూడాలి లేదా వేల పేజీల డాక్యుమెంట్లు సమర్పించాలి. కొన్నిదేశాలకు సులభంగా వెళ్లేందుకు అమెరికా వీసా ఒక షార్ట్‌కట్‌లా పనిచేస్తోంది. అలాంటప్పుడు భారత పాస్‌పోర్ట్ హోల్డర్లకు ప్రయాణ సౌలభ్యం కోసం మరో విదేశీ వీసా ఎందుకు అవసరం కావాలి?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ విధానం భారత పాస్‌పోర్ట్ హోల్డర్ల కదలికలను నియంత్రిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమస్యను ఆయన పన్ను చెల్లింపులతో ముడిపెట్టారు. తాను ప్రత్యక్ష, పరోక్ష పన్నుల రూపంలో ఏటా రూ.75 లక్షల నుంచి రూ.1 కోటి వరకు చెల్లిస్తున్నప్పటికీ, దానికి ప్రతిఫలంగా స్థానికంగా గానీ, అంతర్జాతీయంగా గానీ తనకు ఎలాంటి ప్రయోజనాలు అందడం లేదని వాపోయారు. దేశానికి అత్యధిక పన్నులు చెల్లిస్తున్న పౌరులకు కూడా కనీస ప్రయోజనాలు దక్కకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రయాణ ఆంక్షలు, వ్యవస్థాగత ఇబ్బందుల వల్లే చాలామంది ప్రతిభావంతులైన భారతీయులు ఇతర దేశాల పౌరసత్వం లేదా పాస్‌పోర్టుల కోసం ప్రయత్నిస్తున్నారని ఆయన విశ్లేషించారు. సమస్యలకు గతాన్ని నిందించడం కంటే ప్రస్తుత సవాళ్లను గుర్తించి, వాటిని పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. కాగా, జితేంద్ర అమెరికాలోని నార్తర్న్ ఇల్లినాయిస్ యూనివర్సిటీ నుంచి మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. జితేంద్ర పోస్ట్‌పై ఆన్‌లైన్‌లో మిశ్రమ స్పందనలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది నెటిజన్లు ఆయన వాదనతో ఏకీభవిస్తూ, మెరుగైన అంతర్జాతీయ ప్రయాణ సౌలభ్యం, వ్యవస్థాగత మార్పులు అవసరమని వ్యాఖ్యానించారు. మరికొందరు మాత్రం ఆయన విమర్శలను తప్పుబట్టారు. వీసాల విషయంలో తమ వ్యక్తిగత అనుభవాలు భిన్నంగా ఉన్నాయని,

హైదరాబాద్‌లో 4 సూపర్‌స్పెషాలిటీ పశు వైద్యశాలలు!

హైదరాబాద్: రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగర పరిధిలో మూగజీవాల కోసం మరో నాలుగు సూపర్‌స్పెషాలిటీ పశువైద్య ఆసుపత్రులను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రతిపాదనలు రూపొందించాలని పశుసంవర్ధక శాఖకు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో నారాయణగూడలో మాత్రమే సూపర్‌స్పెషాలిటీ పశు ఆసుపత్రి ఉంది. దానికి నగరం నలుమూలల నుంచి అనారోగ్యానికి గురైన పెంపుడు శునకాలు, పిల్లులు, కుందేళ్లు తదితర జంతువులు, పక్షులను చికిత్స కోసం తీసుకొస్తున్నారు. దీంతో అన్నింటికి చికిత్స అందించడం, శస్త్రచికిత్సలు చేయడం సమస్యగా మారుతోంది. ఈ నేపథ్యంలో జంతు ప్రేమికుల నుంచి వచ్చిన వినతుల మేరకు మహానగర పరిధిలో నాలుగు కొత్త సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. నాలుగు ఆసుపత్రుల నిర్మాణాలకు రూపకల్పన చేయాలని ప్రభుత్వం పశుసంవర్ధక శాఖను ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు పశుసంవర్ధక అధికారులు స్థలాల ఎంపికపై దృష్టి సారించారు. దీంతోపాటు ఆసుపత్రి నమూనా ఇతర అంశాలపై సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)లను సిద్ధం చేస్తున్నారు.

కోల్ ఇండియా బొగ్గు కానుగోలు చేయండి

హైదరాబాద్: రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న విద్యుత్ అవసరాల దృష్ట్యా మహానది కోల్‌ఫీల్డ్స్, కోల్ ఇండియా గనుల నుంచి బొగ్గు కొనుగోలుకు చర్యలు ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై తక్షణమే కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డితో చర్చించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆయన సూచించారు. దసరాలోపు యాదాద్రి థర్మల్ కేంద్రంలో పూర్తిస్థాయిలో విద్యుదుత్పత్తి చేయాలని సీఎం ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఎంసీహెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్ సమావేశ మందిరంలో విద్యుత్ సరఫరాపై సీఎం సమీక్ష జరిపారు. భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. యాదాద్రి థర్మల్ కేంద్రంలో పూర్తిస్థాయి విద్యుదుత్పత్తి ఎందుకు చేయడం లేదని సీఎం అధికారులను ప్రశ్నించారు. యాదాద్రిలో విద్యుదుత్పత్తికి జీ9 గ్రేడ్ బొగ్గు కావాలని.. దాన్ని ఉత్పత్తి చేసే బ్లాకులు సింగరేణిలో లేవని, సమీప భవిష్యత్తులోనూ వచ్చే అవకాశం లేదని అధికారులు తెలిపారు. గత ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనేందుకు సింగరేణికి అనుమతి ఇవ్వకపోవడంతో జీ9 బొగ్గును సరఫరా చేయలేకపోతున్నట్లు అధికారులు తెలిపారు. సింగరేణిలో ఇప్పటికే 14 బొగ్గు బ్లాకులు మూతపడ్డాయని వారు చెప్పారు. జీ9 బొగ్గు లభ్యత లేనప్పుడు ఆ సాంకేతికతతో పనిచేసేలా యాదాద్రి విద్యుత్ కేంద్రాన్ని ఎందుకు నిర్మించారని సీఎం ప్రశ్నించారు. బొగ్గు గనుల వద్దకాకుండా, దూరంగా ఎందుకు నిర్మించారని ఆయన అడిగారు. నాడు రాజకీయ కారణాలతోనే గనుల వద్దకాకుండా వాటికి దూరంగా యాదాద్రి విద్యుత్ కేంద్రాన్ని నిర్మించారని అధికారులు పేర్కొన్నట్లు తెలిసింది. ఎత్తిపోతల పథకాల పంపులకు విద్యుత్ సరఫరాలో ఆటంకం లేకుండా చూడాలని సీఎం సూచించారు. అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలు పూర్తి సామర్థ్యంతో ఉత్పత్తి చేసేలా చూడాలన్నారు. జెన్‌కో ప్లాంట్లకు సింగరేణి నాణ్యమైన బొగ్గు సరఫరా చేయాలని ఆదేశించారు. వ్యవసాయ బోర్లకు విద్యుత్ సరఫరాలో ఆటంకాలు లేకుండా చూడాలని అధికారులకు ఆయన ఆదేశాలు ఇచ్చారు. కరెంటు సరఫరాలో అంతరాయాలకు సంబంధించి అధికారులు ఇచ్చిన సమాధానాలపై సీఎం రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తంచేసినట్లు తెలిసింది. సమస్యలున్నాయని తెలిసినప్పుడు ముందస్తు ఏర్పాట్లు ఎందుకు చేసుకోలేదని విద్యుత్ అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తంచేసినట్లు సమాచారం. రాష్ట్ర అవసరాలకు సరిపడేలా ఎంత కరెంటు అవసరమైనా, ఎక్కడి నుంచైనా కొనుగోలు చేయాలని.. విద్యుత్ కొరత లేకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు.

భారీ వర్షానికి దెబ్బతిన్న చార్మినార్.. ఊడిపడిన ప్లాస్టరింగ్

భాగ్యనగరంలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో చారిత్రక కట్టడం చార్మినార్ స్వల్పంగా దెబ్బతింది. మంగళవారం రాత్రి పాతబస్తీలో సుమారు అరగంట పాటు కురిసిన కుండపోత వానకు లాడ్ బజార్ వైపు ఉన్న మినార్ ప్లాస్టరింగ్ పెచ్చులు ఊడి కిందపడ్డాయి. ఈ ఘటన జరిగిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో తృటిలో ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న చార్మినార్ భద్రతా సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, కిందపడిన ప్లాస్టరింగ్ శకలాలను తొలగించారు. మంగళవారం సాయంత్రం నగరంలో 37.3 మి.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ భారీ వర్షం కారణంగానే మినార్ ప్లాస్టరింగ్ ఊడిపడి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) అధికారులు స్పందించారు. ఎడమవైపు మినార్ కింద ఉన్న గోడ వెలుపలి భాగం కొంత బలహీనపడటంతో భారీ వర్షానికి ప్లాస్టరింగ్ రాలిపోయిందని వారు తెలిపారు. దెబ్బతిన్న భాగానికి మరమ్మతులు నిర్వహించేందుకు ఇప్పటికే టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని, వీలైనంత త్వరగా పనులు ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు. ఇదిలా ఉండగా, రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాల్లో అత్యధికంగా సంగారెడ్డిలో 82.8 మి.మీ వర్షపాతం నమోదైంది. మరోవైపు, ఈ నెల 26వ తేదీ శనివారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో చార్మినార్‌తో పాటు ఇతర చారిత్రక కట్టడాల వద్ద అప్రమత్తంగా ఉండాలని అధికారులు నిర్ణయించారు.

గణేశ్ నిమజ్జనం 25న సెలవు.. భారీ బందోబస్తు

హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 25వ తేదీన (శుక్రవారం) జీహెచ్ఎంసీ పరిధిలో సాధారణ సెలవు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు, నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణంలో ముగించేందుకు పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తును ఏర్పాటు చేసింది. మొత్తం 28,400 మంది సిబ్బందిని భద్రతా విధులకు కేటాయించారు. ఈ నెల 25న నిమజ్జనం ఉండటంతో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు సెలవు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు వెలువరించింది. ఈ సెలవుకు బదులుగా నవంబర్ 14వ తేదీన (రెండో శనివారం) పనిదినంగా పరిగణించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లపై సజ్జనార్

నిమజ్జన ఏర్పాట్లపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. నగర పరిధిలో 20,000 మంది, ఇతర జిల్లాల్లో 8,400 మంది సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది నిఘా కోసం అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతను వినియోగిస్తున్నామని, 24 డ్రోన్లు, 10,000 సీసీటీవీ కెమెరాల ద్వారా నిమజ్జన ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. హుస్సేన్ సాగర్ పరిసరాల్లో 100 హైరైజ్ కెమెరాలు ఏర్పాటు చేశామని, చైన్ స్నాచింగ్‌లు, దొంగతనాల కట్టడికి 25 క్రైమ్ బ్రాంచ్ బృందాలను రంగంలోకి దించినట్లు వివరించారు. మహిళల భద్రత కోసం 'షీ టీమ్స్' నిఘాను ముమ్మరం చేశామని, ఊరేగింపుల్లో డీజేలు వినియోగం, మండపాల వద్ద అసభ్యకర పాటలు, నృత్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో పాత వీడియోలు లేదా తప్పుడు ప్రచారాలను వ్యాప్తి చేయవద్దని ప్రజలకు సూచించారు. ఖైరతాబాద్ గణనాథుని దర్శన గడువు నేటి (బుధవారం) అర్ధరాత్రితో ముగియనుంది. నిమజ్జనం రోజున నగరంలోకి ప్రైవేట్ బస్సులు, భారీ ట్రక్కుల ప్రవేశానికి అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారు.

వందే భారత్‌లో మంటలు.. విజయవాడలో నిలిపివేత

నర్సాపూర్ నుంచి చెన్నై వెళుతున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో స్వల్ప అగ్నిప్రమాదం సంభవించింది. విజయవాడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు. అయితే, రైల్వే సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికులంతా సురక్షితంగా ఉండటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. బుధవారం సాయంత్రం వందే భారత్ రైలు విజయవాడ ప్రధాన రైల్వే స్టేషన్‌కు చేరుకుంటున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. రైలులోని సీ4 కోచ్ చక్రాల ఇరుసు వద్ద ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే ఆ ప్రాంతమంతా పొగలు కమ్ముకోవడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు. అప్రమత్తమైన రైల్వే సిబ్బంది వెంటనే రైలును విజయవాడ స్టేషన్‌లో నిలిపివేశారు. అగ్నిమాపక పరికరాల సహాయంతో మంటలను పూర్తిగా ఆర్పివేశారు. ముందుజాగ్రత్త చర్యగా, ప్రమాదానికి గురైన రైలును స్టేషన్‌లోనే నిలిపి ఉంచి సాంకేతిక తనిఖీలు చేపట్టారు. ప్రయాణికులను వారి గమ్యస్థానమైన చెన్నైకి చేర్చేందుకు ప్రత్యామ్నాయంగా మరో రైలును ఏర్పాట్లు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

కర్ణాటక స్నేహహస్తం

హైదరాబాద్: తెలంగాణకు కర్ణాటక స్నేహహస్తం అందించింది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి ఆలమట్టి నుంచి నీటి విడుదలకు అంగీకరించింది. తెలంగాణ ప్రతినిధి బృందంతో బుధవారం మరోసారి చర్చలు జరిపిన కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ దశలవారీగా నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలమట్టి కింద పది రోజులపాటు వారబందీని అమలు చేసి నీటిని విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నారని రాష్ట్ర ప్రతినిధుల బృందంలోని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. బుధవారం నుంచే నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని సూచించారని చెప్పారు. కర్ణాటక నిర్ణయం రెండు రాష్ట్రాల మధ్య స్నేహానికి, సోదరభావానికి నిదర్శనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. డీకే శివకుమార్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే కర్ణాటక శాసనసభ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఆ ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదని తెలిసింది.

లేఖ రాసి, బృందాన్ని పంపి..

ఎల్‌నినో, వర్షాభావం నేపథ్యంలో జూరాలకు ఎగువ నుంచి ప్రవాహం లేదు. ఉన్న నీటినే తాగునీటి అవసరాలకు వచ్చే ఏడాది వరకు నిల్వ ఉంచాల్సి రావడంతో ఆయకట్టుకు నీరివ్వలేని పరిస్థితి. మరోవైపు పంటలు ఎండిపోకుండా సాగుకు నీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఆలమట్టి నుంచి ఐదు టీఎంసీల నీటిని విడుదల చేయాలని డీకే శివకుమార్‌ను ఫోన్లో కోరిన సీఎం రేవంత్‌రెడ్డి, ఓ ప్రతినిధి బృందాన్ని బెంగళూరుకు పంపారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు కృష్ణమోహన్‌రెడ్డి, మేఘారెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు మంగళవారం బెంగళూరు వెళ్లి డీకే శివకుమార్‌తో చర్చలు జరిపారు. ముఖ్యమంత్రి రాసిన లేఖను అందజేశారు. అంతకు ముందే నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. జూరాల ఆయకట్టు రైతుల ఇబ్బందులను వివరించారు.

సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడిగా ఐలేష్ కుమార్



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి :తెలంగాణ సాంస్కృతిక సారథి, మహబూబాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.బుధవారం,జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో,కళాకారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో, కళాకారుల సమస్యలు,సంక్షేమం, సాంస్కృతిక కార్యక్రమాలపై చర్చించారు.సభ్యుల ఏకాభిప్రాయంతో,నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షుడిగా మునుకుంట్ల ఐలేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బండ వెంకన్న ఎన్నికైనట్లు తెలిపారు.ఉపాధ్యక్షురాలిగా వజ్జ రాజ్యలక్ష్మి,సహాయ కార్యదర్శిగా డాంగి రోజా, కోశాధికారిగా ప్రవీణ్ కుమార్ ఎన్నికైనట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా,జిల్లా అధ్యక్షులు మునుకుంట్ల ఐలేష్ కుమార్ మాట్లాడుతూ,తనపై నమ్మకం ఉంచి,ఎన్నుకున్న ప్రతి కళాకారుడికి కృతజ్ఞతలు తెలిపారు.తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని,కళాకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బండ వెంకన్న మాట్లాడుతూ, కళాకారుల మధ్య ఐక్యతను బలోపేతం చేస్తామని, సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో, జిల్లాలోని కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

– ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలను నాటి సంరక్షించాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది అన్నారు. బుధవారం సూర్యాపేట జమ్మిగడ్డలోని లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్‌లో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు నాటిన మొక్కలే రేపటి తరాలకు జీవనాధారమని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు లయన్స్ క్లబ్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్ చైర్మన్ మీలా మహదేవ్, గవర్నర్ గుడిపూడి వెంకటేశ్వరరావు, సెక్రటరీ పెండం చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీ మిరియాల సుధాకర్, త్రివేణి హరి, పెద్దిరెడ్డి గణేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణు, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, అబ్దుల్ రహీం, ఎలిమినేటి అభినయ్, నాగేల్లి అరుణ్ కుమార్, నాగు నాయక్, పంతంగి దశరథ, పడిదల రవి, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐ నల్గొండలో యశోద ఆసుపత్రి ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



నల్గొండ, ప్రజాస్ఫూర్తి: ఆరోగ్యంపై నిరంతర శ్రద్ధ, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా మన ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవడంతో పాటు, జీవన శైలి సంబంధిత అనారోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుందని హైదరాబాద్ యశోద ఆసుపత్రి వైద్యులు డా. ధీరజ్ అన్నారు.భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) నల్గొండ డివిజనల్ మేనేజరు సువీన్ కుమార్ ఆదేశాల మేరకు సంస్థ సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకై యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో బుధవారం సంస్థ కార్యాలయ ప్రాంగణంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో భాగంగా రక్తంలో చక్కెర స్థాయి బరువు, రక్తపోటు ఇ సి జి తదితర ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు.శిబిరంలో గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డా. ధీరజ్, గైనకాలజిస్ట్ డా. సుష్మ, జనరల్ ఫిజీషియన్ డా. అంబేద్కర్ పాల్గొని సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సీఐ అధికారులు కె. కృష్ణమూర్తి, విద్యాసాగర్, ప్రకాశ్, కాశిరెడ్డి, ఏడుకొండలు, రాకేష్, రాము, శంకర్ పాల్గొన్నారు. ఎఫ్‌సీఐ సిబ్బంది ఫరీద్, బాబీ నాయక్, సతీష్ రెడ్డి, క్రాంతి, అజయ్, హిమ బిందు, రాఘవేంద్ర, రాంబాబుతో పాటు విభాగం సిబ్బంది ఎం. వినయ్ కుమార్, నవీన్, సాయి కృష్ణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సర్పంచ్ భోద సైదిరెడ్డికి ఘన సన్మానం



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి :మండలంలోని ఎల్బీనగర్ గ్రామంలో శివాజీ నగర్‌కు చెందిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బుధవారం గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు భోద సైదిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు.వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ఉత్సవాల విజయవంతా నికి సర్పంచ్ అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతగా కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు జానయ్య చారి, శ్రీనివాస్ రావు, భూపాల్ రెడ్డి, రాజేశ్వరి, మాధవి, సంధ్య, హారిక, ఉమా, గోపాలకృష్ణ, వెంకటేశ్వర్రావు, అనిల్, సైదిరెడ్డి, లక్ష్మమ్మ, వెంకటరెడ్డి, రత్నకుమారి, అరుణకుమారిలతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామ భక్తులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

స్వర్ణ గిరిలో అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను భక్తిశ్రద్ధలతో విశేషంగా నిర్వహించారు.సుప్రభాత సేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని భక్తులకు కల్పించారు. బుధవారం ఉదయం 5:45 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారు బావి నుండి శ్రద్ధాభక్తులతో తీసుకువచ్చారు. ఉదయం 6:30 కు శ్రవణ నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరి క్షేత్రంలో భక్తులు అధిక సంఖ్యలో గిరి ప్రదక్షిణ చేశారు.ముందుగా కొండ కింద ఉన్న శ్రీ వారి పాదాల వద్ద ప్రత్యేక పూజలు చేసి అనంతరం గోవింద నామ స్మరణ చేస్తూ గిరి ప్రదక్షిణ గావించారు. గిరి ప్రదక్షిణ చేసిన భక్తులకు ఆలయ నిర్వాహకులు మంచి నీరు మజ్జిగ అందించి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మణిమయ శోభిత స్వర్ణాభరణాలతో, పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి, వేయి నామాలతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్రనామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మపుష్పాలతో,శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది.భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు.ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి , సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3,000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం అయినా శ్రావణ నక్షత్రం సందర్భంగా బుధవారం సాయంత్రం 6:30 కి స్వామివారి రథోత్సవ సేవ ఆదిమధ్యాంతరహితుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో రథం పై శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి రథోత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.

అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

*** కుంటాల సర్వసభ్య సమావేశం లో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**



ప్రజా స్ఫూర్తి, భైంసా: అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలు పరిష్కరించి, గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు.బుధవారం కుంటాల మండల సర్వసభ్య సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో అధికారులదే కీలక పాత్ర అన్నారు. సర్పంచ్ లు చెప్పిన సమస్యలను పరిష్కరించేందుకు పాటుపడాలని సూచించారు. శాఖల వారిగా అధికారులు ప్రగతి నివేదికలు వినిపించగా, సర్పంచులు గ్రామాల సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఉపాధి హామీ పథకంలో మంజూరైన నిధులు, పనులు ఎక్కడి వరకు వచ్చాయి ఆయన సమావేశంలో అడిగి తెలుసుకున్నారు.

*** వెంకుర్ గ్రామంలో మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

వెంకూరు గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక పురోగతి సాధించాలన్నారు. గ్రామస్తులు పలు సమస్యలు విన్నవించగా నిధులు మంజూరు చేయించి, పనులు పూర్తి చేస్తానన్నారు.

*** పెంచికల్ పాడ్ గ్రామంలో గోదాం నిర్మాణానికి భూమి పూజ**

30 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న గోదాం నిర్మాణానికి ఎమ్మెల్యే పటేల్ భూమి పూజ చేశారు. గోదాం త్వరగా నిర్మించుకుంటే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. అనంతరం విట్టాపూర్ గ్రామంలో గణేష్ మండపం వద్ద గణనాథునికి పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

తల్లంపాడులో ఆయుర్వేద వైద్యశిబిరం విజయవంతం



పాలేరు, ప్రజా స్ఫూర్తి: ఖమ్మం రూరల్ ,ధన్వంతరీ జయంతి, 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకొని బుధవారం తల్లంపాడు ఆయుర్వేద ఆసుపత్రిలో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు సీనియర్ ఆయుర్వేద వైద్యాధికారి రవికుమార్ తెలిపారు. ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మొదటి రోజైన 21వ తేదీన వయో వృద్ధులకు ఆరోగ్య కరమైన ఆహారాలపై అవగాహన, అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్య పదార్థాలపై పోషణ అభియాన్ అవగాహన, రెండో రోజు ఈనెల 22న యోగా వాక్, ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు యోగా ధ్యానం చేయించి అవగాహన కల్పించామని, మూడవ రోజైన ఆయుర్వేద దినోత్సవం రోజు ఆయుర్వేద సృష్టికర్త ధన్వంతరి చిత్ర పటానికి పూలమాలలు వేసి పూజ, ఆయుర్వేద వైద్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు వైద్యాధికారి రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆయుష్ విభాగం నందు ఆయుర్వేదం, యోగ, యునాని, సిద్ధ, హోమియో అంతర్భాగాలని తెలిపారు. అన్ని రకాల వ్యాధులకు వైద్యం అందించబడుతుందని, ఆయుర్వేదం, యోగ అనేవి సంపూర్ణ ఆరోగ్యం కోసం ఎంతో దోహద పడతాయని తెలిపారు. ఈ వైద్య శిబిరం లో సుమారు 90మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో సర్పంచ్ అంబేద్కర్, ఉప సర్పంచ్ అరవింద్, వార్డు సభ్యులు, ఫార్మసిస్ట్ వజ్రమ్మ ఎం ఎన్ ఓ లింగయ్య, యోగా శిక్షకులు కొండల్ రావు, శివాని, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

– ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలను నాటి సంరక్షించాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది అన్నారు. బుధవారం సూర్యాపేట జమ్మిగడ్డలోని లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్‌లో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు నాటిన మొక్కలే రేపటి తరాలకు జీవనాధారమని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు లయన్స్ క్లబ్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్ చైర్మన్ మీలా మహదేవ్, గవర్నర్ గుడిపూడి వెంకటేశ్వరరావు, సెక్రటరీ పెండం చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీ మిరియాల సుధాకర్, త్రివేణి హరి, పెద్దిరెడ్డి గణేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణు, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, అబ్దుల్ రహీం, ఎలిమినేటి అభినయ్, నాగేల్లి అరుణ్ కుమార్, నాగు నాయక్, పంతంగి దశరథ, పడిదల రవి, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గణనాథుని సన్నిధిలో మహా కుంకుమ పూజలు



జనగామ, ప్రజాస్ఫూర్తి : శ్రీ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంతో పాటు జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో గణేష్ కమిటీల ఆధ్వర్యంలో మహా కుంకుమ పూజ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. పట్టణంలోని మార్కెట్ వీధి, ధర్మశాల వీధి, రెడ్డి స్ట్రీట్ తదితర ప్రాంతాల్లో స్థానికుల సౌజన్యంతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని మండలాలు,గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు. భక్తి శ్రద్ధలతో గణనాథుడిని పూజిస్తూ,కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల కోసం ప్రత్యేక పూజలు చేస్తున్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహిళా మూర్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ లంబోదరుని పూజల్లో భాగస్వాములు కావాలని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

జీళ్లచెరువులో ప్రశాంతంగా నిమజ్జనం

*** కూసుమంచి సీఐ సంజీవ్**



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: కూసుమంచి మండల వ్యాప్తంగా కొలువైన గణేష్ విగ్రహాలను జీళ్ల చెరువు గ్రామంలోని ఊర చెరువులో నిమజ్జనం చేసేందుకు ప్రత్యేక ఘాట్ ఏర్పాటు చేసినట్లు సీఐ సంజీవ్ తెలిపారు. ఈ నిమజ్జన ఘాట్ వద్ద 30 మంది గజ ఈతగాలను ఒక భారీ క్రేను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు అంతా సమన్వయం చేసుకొని నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఆయన కోరారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో భాగంగా బుధవారం నిమజ్జనానికి వచ్చిన విగ్రహాలను ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేసినట్లు సీఐ తెలిపారు. ఉత్సవ కమిటీల సభ్యులు గ్రామాలలో పోలీసు సిబ్బందికి సహకరించి త్వరితగతిన నిమజ్జనం ఘాటుకు విగ్రహాలు తరలే ఎందుకు సహకరించాలని సూచించారు. డీజే లకు అనుమతి లేదని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా ఎంతటి వారైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ హెచ్చరించారు. పోలీస్ శాఖలోని కిందిస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు విగ్రహాలు నిమజ్జన ఘాటుకు తరలించే విధంగా ఎస్సై నాగరాజును ఆదేశించారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో సీఐ సంజీవ్ తో పాటు కూసుమంచి తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ జశ్వంత్ కుమార్, ఎస్ ఐ నాగరాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ డీఎస్సీఎస్‌సీడీఎస్ ఈడీగా వీ. ఉపేంద్ర బాధ్యతల స్వీకరణ



మహబూబాబాద్ జిల్లా ,ప్రజాస్ఫూర్తి: మహబూబాబాద్ జిల్లా షెడ్యూల్డ్ కాస్ట్స్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వీ. ఉపేంద్ర బుధవారం బాధ్యతలు స్వీకరించారు.తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మహబూబాబాద్ జిల్లాలో పోస్టింగ్ లభించింది.ఇంతకుముందు ఆమె ఖమ్మం జిల్లాలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్డ్ కాస్ట్ డెవలప్‌మెంట్ శాఖ ద్వారా జారీ చేసిన జీవో ఆర్టినంబర్.233,ఈ నెల : 11లో రాష్ట్రంలోని మూడు షెడ్యూల్డ్ కాస్ట్స్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ సొసైటీలకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా పదోన్నతి కల్పించి పోస్టింగ్‌లు కేటాయించింది.ఇందులో భాగంగా వీ. ఉపేంద్రను మహబూబాబాద్ డిఎస్సీ ఎస్సీడీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పోస్టింగ్

ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఖమ్మంలో ఈఓ, డిఎస్సీ ఎస్సీడీఎస్ గా పనిచేస్తున్న వీ. ఉపేంద్రకు మహబూబాబాద్ డిఎస్సీ ఎస్సీడీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు.ఈ పోస్టింగ్ ప్రస్తుతం ఉన్న ఖాళీకి అనుగుణంగా చేపట్టినట్లు ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది.అలాగే పదోన్నతి పొందిన అధికారులు తమకు కేటాయించిన పోస్టుల్లో 15 రోజుల్లోగా విధుల్లో చేరాలని,సంబంధిత శాఖాధికారులు, జిల్లా కలెక్టర్లు తదుపరి అవసరమైన చర్యలు తీసుకుని అధికారులు విధుల్లో చేరినట్లు ప్రభుత్వానికి అనుగుణ నివేదిక సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కార్యాలయ సిబ్బంది, అధికారులు వీ. ఉపేంద్రకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్సీ సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడంతో పాటు,ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా డిఎస్సీ ఎస్సీడీఎస్ కార్యకలాపాలను మరింత ప్రజలకు సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

ఘనంగా గణనాథులు నిమజ్జనం



గరిడేపల్లి ,ప్రజాస్ఫూర్తి. గరిడేపల్లి మండల కేంద్రంలో రచ్చబండ తుంబాయిగడ్డ లలో గణనాథుల నిమజ్జనంకు తరలి వెళ్తున్న మహిళలు గరిడేపల్లి మండలంలోని గ్రామాల్లో బుధవారం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు తొమ్మిది రోజులపాటు పూజ నిర్వహించిన భక్తులు గణపతిదేవులను గ్రామంలో మేళతారాలతో నృత్యాలతో ఊరేగింపు నిర్వహించి నారు అనంతరం నిమజ్జనానికి మట్టపల్లి వాడపల్లి వేదాద్రి పెనుగంచిప్రోలు తదితర ప్రాంతాలకు తరలి వెళ్లారు

గణనాథుని సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన నాగ సీతారాములు



ప్రజాస్ఫూర్తి,కొత్తగూడెం : చుంచుపల్లి మండలం బాబు క్యాంపు లో ప్రధాన రహదారి ప్రక్కన బొమ్మిడి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు . అనంతరం అన్నప్రసాద కార్యక్రమమును ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు . కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండప కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గడ్డిపల్లిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డికి స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం ఘన స్వాగతం పలికారు. నేరేడుచర్ల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో పాల్గొనేందుకు మంత్రి హెలికాప్టర్ ద్వారా గడ్డిపల్లికి చేరుకున్నారు.ఈ సందర్భంగా హెలిప్యాడ్ వద్దకు భారీ సంఖ్యలో చేరుకున్న పార్టీ శ్రేణులు, పందలాది మంది కార్యకర్తలు ఆయనకు పూలమాలలు, శాలువాలతో సాదర స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి ప్రత్యేక కాన్వాయ్ ద్వారా నేరేడుచర్ల మండలంలోని మేదారం గ్రామానికి పయనమై వెళ్లారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ సుందరి నాగేశ్వరరావు శోభన్ బాబు గుండు రామాంజిగౌడ్ పరకాల పరమేష్ స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మిక ఉద్యమ నేత బొట్ల శ్రీనివాస్ ఆశయాలను కొనసాగిస్తాం

: మోకు కనకారెడ్డి



జనగామ, ప్రజాస్ఫూర్తి : కార్మిక ఉద్యమ నేత, అమరజీవి, మాజీ కౌన్సిలర్ కామ్రేడ్ బొట్ల శ్రీనివాస్ ఆశయాలను ముందు కు తీసుకెళ్లేందుకు నిరంతరం ప్రజా ఉద్యమాలను కొనసాగిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నా రు. బుధవారం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన సిపిఎం కార్యా ల యంలో బొట్ల శ్రీనివాస్ రెండో వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వర్ధంతి సభలో కనకారెడ్డి మాట్లాడుతూ మున్సి పల్ కార్మికులు, డ్రైవర్ల హక్కుల కోసం బొట్ల శ్రీనివాస్ అనేక ఉద్యమాలు నిర్వ హించారని తెలిపారు. కార్మికులకు పీ ఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించడం లో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. కార్య క్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి,బొట్ల శేఖర్,జిల్లా కమిటీ సభ్యులు పి.ఉపేందర్, ఎం.డీ అజారుద్దీన్, సీనియర్ నాయకులు ఎం .డీ దస్తగిరి, ఆర్.నిత్య నాయక్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బి. వెంకట మల్లయ్య, పి.శ్రీకాంత్, నాయకులు ఎం.డీ మున్నీర్, సంపత్, సురేష్, వెంకటేష్, సుధాకర్, రాజు, పాండు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా:జిల్లా పోలీస్ కార్యాలయంలో మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది ఎస్పీకి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అధికారులు, సిబ్బంది సమక్షంలో ఎస్పీ కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పోలీసు అధికారులు ఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది చూపిన ఆత్మీయతకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ సమన్వయంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని ఎస్పీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్‌ను సందర్శించనున్న ఎమ్మెల్యే పల్లా

*** మాజీ మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్‌తో కలిసి పరిశీలన.**

జనగామ, ప్రజాస్ఫూర్తి : తెలంగాణలోని థర్మల్ పవర్ స్టేషన్ల లో జరుగుతున్న పరిణామాలపై వాస్తవాలను తెలుసుకు నేందుకు బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చే సిన ఆరు బృందాలు నేడు వివిధ పవర్ స్టేషన్లను సందర్శించనున్నాయి. ఇందు లో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాజీ మంత్రులు ఎర్రబెల్లి ద యాకర్‌రావు, సత్యవతి రాథోడ్‌తో కలి సి భూపాలపల్లి జిల్లాలోని కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్ ను సందర్శించను న్నారు. ఈ సందర్భంగా పవర్ స్టేషన్ లోని పరిస్థితులను పరిశీలించి, అక్కడి పరిణామాలపై వాస్తవాలను తెలుసుకో నున్నారు.

*** సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఫారెస్ట్ అధికారి సమీనా...**

హైనా దాడిలో లేగదూడ మృతి



చిగురుమామిడి/ ప్రజాస్ఫూర్తి:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన మొలుగురి రవీందర్ అనే రైతు తన వ్యవసాయ క్షేత్రం వద్ద గల షెడ్డులో కట్టేసిన లేగదూడపై బుధవారం తెల్లవారుజామున హైనా దాడి చేసి హతమార్చిందని బాధిత రైతు రవీందర్ రోధిస్తూ తెలిపారు. రోజు వారీలాగే వ్యవసాయ క్షేత్రంలోని షెడ్డులో లేగదూడను కట్టేసి తెల్లవారుజామున వచ్చి చూసేసరికి హైనా దూడను హతమార్చి అక్కడి నుండి పరారవుతూ కనిపించిందని విలపించారు. కళ్లముందే ఏడాదిన్నర వయసున్న లేగదూడ ప్రాణాలు కోల్పోవడంతో బాధిత రైతు కన్నీరుమున్నీరుగా రోధించారు.మృతి చెందిన లేగదూడ విలువ సుమారు 20వేల వరకు ఉంటుందని ఆయన తెలిపారు.ఈ ఘటనపై రైతు వెంటనే అటవీ శాఖ అధికారులకు, పశువైద్యాధికారికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సమీనా వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని,పరిసరాలను,పాదముద్రలను పరిశీలించారు.నష్టపోయిన రైతు రవీందర్‌ను ఆమె ఓదార్చి ధైర్యం చెప్పారు.విషయం తెలుసుకున్న గాగిరెడ్డిపల్లె సర్పంచ్ సన్నీళ్ల కవిత వెంకటేశం బాధిత రైతు రవీందర్‌ను పరామర్శించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కవిత మాట్లాడుతూ హైనా దాడిలో లేగదూడను కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన రైతును ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు.బాధితుడికి ప్రభుత్వం నుండి తగిన నష్టపరిహారం అందేలా తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ భరోసా ఇచ్చారు. తమను ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు రవీందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ

*** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రత్యేక కా ర్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉద్యానవన తోటల పెంపకంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 590 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, మరింత విస్తరించేందుకు రైతుల్లో అవగాహన కల్పించి ఆసక్తి పెంచాలని సూచించారు. ఇప్పటి వరకు 430 ఎకరాలకు డ్రిప్ ఇరిగేషన్ అందించినట్లు అధికారులు వివరించగా, మహిళా సంఘాల రైతు సేవా కేంద్రాల ద్వారా డ్రిప్ పరికరాలను రైతులకు విక్రయించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంఐడిహెచ్ పథకం కింద సీడ్ ప్రాసెసింగ్ కార్యక్రమాలను విస్తరించాలని,టమాటా, బెండ, ఎర్ర మిరప సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలో వెదురు, అరటి సాగుకు అనువైన భూములను గుర్తించి ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. అరటి సాగులో ఎకరానికి 1,100 మొక్కలు నాటేలా, మొక్కల మధ్య 1.8 మీటర్ల దూరం ఉండేలా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఆధునిక ఉద్యానవన పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో డీ హెచ్ఎస్ఓ నర్సయ్య, డీఆర్‌డీఓ భాస్కర్, ఉద్యానవన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ విద్య, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

*** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**



బచ్చనపేట/జనగామ, ప్రజాస్ఫూర్తి : పాఠశాలల్లో కంప్యూటర్ విద్య, పరిశుభ్రతతో పాటు విద్యా ప్రమాణాల పెం పుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉపాధ్యా యులను ఆదే శించారు. బుధవారం మండలం లోని పోచన్నపేట గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాలను ఆయన ఆకస్మి కంగా సందర్శించి విద్యాబోధన, మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించారు.ముం దుగా పాఠశాలలోని ఏఐఎక్స్ఎల్ కం ప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన కలెక్ట ర్, ఇంటర్నెట్ సౌకర్యంపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు కంప్యూటర్లను సద్వినియోగం చేసుకునేలా కంప్యూటర్ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం వివిధ తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యసన స్థాయిని పరిశీలించారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రతను పరిశీలించిన కలెక్టర్, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. పాఠశాలలో 120 మంది విద్యార్థులు ఉన్నట్లు ఎంఈఓ వెంకట్ తెలిపారు. బయట నిర్వహిస్తున్న రెండు తరగతులను పాఠశాల భవనంలోని గదుల్లోకి మార్చాలని ప్రధానోపాధ్యాయురాలు అమృతకు సూచించారు. మధ్యాహ్న భోజనశాలను పరిశీలించిన కలెక్టర్, కట్టెల పొయ్యి పై వంట చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక పై గ్యాస్ పొయ్యి పైనే వంట చేయాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు, క్రమ శిక్షణ, పరిశుభ్రతతో పాటు మెరుగైన విద్యా బోధనపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై బాగా చదువుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో ఎంఈఓ వెంకట్, ప్రధానోపాధ్యాయురాలు అమృత, ఉపాధ్యాయులు, సిబ్బంది, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీఎస్ గేమింగ్ యాక్ట్ కేసులో

ఇద్దరికి 30 రోజుల జ్యుడీషియల్ రిమాండ్

*** మరో 8 మందికి రూ.3 వేల చొప్పున జరిమానా**



నర్సాపూర్, ప్రజాస్ఫూర్తి: నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2025లో టీఎస్ గేమింగ్ యాక్ట్ కింద నమోదైన కేసులో ఇద్దరు నిందితులకు 30 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ నర్సాపూర్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు తీర్పు వెలువరించింది. అహ్మద్‌నగర్ గ్రామానికి చెందిన బేగరి కుమార్, జనకంపేట గ్రామానికి చెందిన జక్కుల నర్సింలును కోర్టు దోషులుగా నిర్ధారించి 30 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఇదే కేసులోని మరో 8 మంది నిందితులకు ఒక్కొక్కరికి రూ.3,000 చొప్పున జరిమానా విధించింది.ఈ కేసును నర్సాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రంజిత్ కుమార్ దర్యాప్తు చేశారు. స్టేషన్ రైటర్ బి.సురేష్, కోర్టు కానిస్టేబుల్ హరిబాబు గౌడ్‌తో పాటు పోలీసు సిబ్బంది దర్యాప్తులో సహకరించారు.చట్టవిరుద్ధమైన జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై నర్సాపూర్ పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఇలాంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.

వినాయక నిమజ్జనం సందర్భంగా జరిగిన

ఘర్షణ పై 18 మంది పై కేసు నమోదు

వలిగొండ,ప్రజాస్ఫూర్తి: వలిగొండ మండలం ఆరూర్ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి సుమారు రెండుగంటల సమయంలో, వినాయక నిమజ్జనం సందర్భంగా స్నేహ యూత్ ఇంకా ఫ్రెండ్స్ యూత్ సభ్యుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది.ఈ ఘటనపై వలిగొండ పోలీస్ స్టేషన్‌లో ఇరువర్గాలకు చెందిన 18 మందిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. వినాయక నిమజ్జన శోభయాత్ర కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎవరైనా వ్యక్తులు నిమజ్జనం సందర్భంగా గొడవలు, ఘర్షణలు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజలు సంయమనం పాటించి, వినాయక నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు

కన్నుల పండుగగా భజన మందిరం గణేష్ శోభాయాత్ర



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట పట్టణంలోని శ్రీ వేదాంత భజన మందిరం నందు గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు అందుకున్న వినాయకుని నిమజ్జనం సందర్భంగా శోభాయాత్రను కన్నుల పండుగ నిర్వహించారు. ప్రత్యేకంగా పూలతో అలంకరించిన వాహనంలో వినాయకున్ని చేర్చి భజన బృందం కోలాటాలతో శోభాయాత్రను నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో అర్చకులు దరూరి సింగరాచార్యులు, ధరూరి రాఘవాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కోలాట మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్, సోమ సుమన్ , షీలా శంకర్ చిత్తలూరి శ్రీధర్, చల్ల సత్యనారాయణ, ఈగ శ్రీను,కక్కిరేణి విజయ్, ఓరుగంటి చంద్రశేఖర్, వరగాని వెంకటేశ్వర్లు, అంతటి దినేష్ ,వనమా విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.3,47,116లకు లడ్డూ దక్కించుకున్న కంచర్ల శ్రీనివాస్



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:మణుగూరు మండలంలో బంగారు, వెండి వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయకుడి చేతిలోని లడ్డూ ప్రసాదానికి బుధవారం నిర్వహించిన వేలంపాట ఉత్సాహభరితంగా సాగింది. ఈ వేలంపాటలో నీరజా జ్యూయలరీస్ అధినేత కంచర్ల శ్రీనివాస్ రూ.3,47,116లకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. వేలంపాటలో శ్రీ లక్ష్మీ శ్రీనివాస్ జ్యూయలరీ అధినేత దుగ్గి సతీష్, కంచర్ల శ్రీనివాస్ మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. చివరకు కంచర్ల శ్రీనివాస్ అత్యధికంగా రూ.3,47,116లు పలికి లడ్డూను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా బంగారు వెండి వర్తక సంఘం ప్రతినిధులు, వ్యాపారులు, భక్తులు పాల్గొన్నారు. లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న కంచర్ల శ్రీనివాస్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

మతసామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరుల సేవ

*** గణేశ్ నిమజ్జన భక్తులకు ఉచితంగా వాటర్ బాటిళ్ల పంపిణీ**

జనగామ, ప్రజాస్ఫూర్తి : మతసామర స్యానికి ప్రతీకగా జిల్లా కేంద్రంలో హమ్ సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణేశ్ ని మజ్జన భక్తులకు ఉచితంగా తాగునీటి బాటిళ్లను పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకూబ్ పాషా నేతృత్వంలో ముస్లిం సోదరులు గత ఐదేళ్లుగా వినాయక చవితి సంద ర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నారు. బుధవారం సాయంత్రం పట్ట ణ ఆర్టీసీ చౌరస్తాలోని పాలకుర్తి మినీ బ స్టాప్ వద్ద నిమజ్జనానికి తరలివెళ్తున్న భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఉచిత వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ యాకూబ్ పా షా మాట్లాడుతూ “కుల, మత భేదాల కు అతీతంగా మానవ సేవే మా లక్ష్యం” అన్నారు. గణేశ్ నిమజ్జన వేడుకల్లో పా ల్గొనే భక్తులకు సేవ చేయడం ఆనందం గా ఉందని, మతసామరస్యం, సోదర భావాన్ని మరింత బలోపేతం చేసే సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తా మని తెలిపారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్, భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు.బుధవారం బీబీనగర్ యాదగిరిగుట్ట ఆలేర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు చెరువులనుతహసీల్దార్, ఎంపీడీఓలతో కలిసి ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి చెరువు వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, నిమజ్జన ప్రదేశం తదితర అంశాలను పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, విద్యుత్ మరియు ఇతర భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రతి రైతు ఫార్మర్ ఐ.డి చేయించుకోవాలి

*** అగ్రికల్చర్ ఏవో రాజేశ్వరి**



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : మండలంలో ప్రతి రైతు ఫార్మర్ ఐడి చేయించుకోవాలని అగ్రికల్చర్ బి. రాజేశ్వరి సూచించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి, పత్తి, మొక్కజొన్న, కంది వంటి పంటల కొనుగోళ్లకు , ఎరువుల కొనుగోళ్ల యాప్ కు ,బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సేవలు ఇతర ప్రయోజనాలు పొందడానికి రైతు సేవలు, సబ్సిడీలు ,వ్యవసాయ సంబంధిత సేవలకు సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు గ్రామాలలో రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమాలు నిర్వహించుతామని గ్రామాలలో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరుతూ , అవకాశం లేనియెడలమీ సేవ సెంటర్‌లో కూడా ఫార్మర్ ఐడి చేయించుకోవచ్చని ఆమె సూచించారు . ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు .

నిర్మల్ జిల్లా ఇన్‌చార్జి అదనపు కలెక్టర్‌గా రాథోడ్ రమేష్ బాధ్యతల స్వీకరణ



ప్రజాస్ఫూర్తి, భైంసా: నిర్మల్ జిల్లా ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా డీఆర్వో రాథోడ్ రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం పలువురు జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు రాథోడ్ రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా పరిపాలనలోని వివిధ అంశాలు, రెవెన్యూ శాఖకు సంబంధించిన కార్యక్రమాలపై అధికారులు ఆయనకు వివరాలు అందజేశారు.కార్యక్రమంలో డీపీఆర్వో విష్ణువర్ధన్, సివిల్ సప్లై డీఎస్ఓ రాజేందర్, డీఎం సుధాకర్, ఏఓ ప్రవీణ్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలి

*** రైతులకు ఏవో ప్రీతమ్ కుమార్ సూచన**



గరిడేపల్లి,ప్రజాస్ఫూర్తి:డిసెంబర్ 1, 2025 నుంచి ఆగస్టు 13, 2026 వరకు కొత్తగా భూమి పట్టాదారు పాస్‌పుస్తకా లు పొందిన రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐడీ) చేయించుకోవాల ని మండల వ్యవసాయ అధికారి (ఏవో) ప్రీతమ్ కుమార్ సూచిం చారు.రైతుల సౌకర్యార్థం సెప్టెంబర్ 22 నుంచి 30వ తేదీ వరకు ప్రత్యేక ఫార్మర్ ఐడీ నమోదు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఫార్మర్ ఐడీ నమోదు చేసుకోని అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఫార్మర్ ఐడీ నమోదు కోసం ఆధార్ కార్డు,పట్టాదారు పాస్‌పుస్తకం,ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ ఫోన్ తీసుకుని సమీపంలోని రైతు వేదికలోని ఏఈఓలను లేదా మీసేవ కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, రైతులకు అందించే వివిధ సేవలను మరింత సులభంగా, పారదర్శకంగా అందించేందుకు ఫార్మర్ ఐడీ నమోదు కీలకమని ఏవో ప్రీతమ్ కుమార్ పేర్కొన్నారు.మండలంలోని అర్హులైన ప్రతి రైతు ఫార్మర్ ఐడీ నమోదు చేసుకునేలా ఏఈఓలు రైతులకు అవగాహన కల్పిస్తూ చర్యలు చేపడుతున్నారని తెలిపారు.రైతులందరూ సెప్టెంబర్ 30లోగా ఫార్మర్ ఐడీ నమోదు చేసుకుని ప్రభుత్వ సేవలు, వ్యవసాయ పథకాల ప్రయోజనాలను పొందాలని ఏవో ప్రీతమ్ కుమార్ కోరారు.

ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం



వనపర్తి, ప్రజాస్ఫూర్తి: వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలం నాగరాల గ్రామం మొదటి సెంటర్లో బస్టాండ్ దగ్గర ఉన్న పార్కు ప్రక్కన , రెండవ సెంటర్లో గోండెని చెరువు దగ్గర కొత్త ట్రాన్స్ఫార్మర్స ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాగరాల గ్రామం సర్పంచ్ గుంటి మహదేవ్, ఉప సర్పంచ్ సి.కురుమయ్య, వార్డ్ మెంబర్స్ జయమ్మ,కురుమూర్తి, నరేష్ శెట్టి,పంచాయతీ సెక్రెటరీ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దిలేటి,వెంకటేశు,చంద్రయ్య పూర్ణకంటి బొక్కలయ్య , గ్రామ ప్రజలకు పాల్గొన్నారు.

తపాలాపూర్ గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



ప్రజాస్ఫూర్తి, జన్నారం :జన్నారం మండలం లోని తపాలాపూర్ గ్రామపంచాయతీలో బుధవారం రోజున ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ దీపాంజలి ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో సుమారు 150 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు. మధుమేహం, అస్తమా బాధితులను ప్రత్యేకంగా గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కవిత, ఉపసర్పంచ్ జగన్, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి జిల్లాలో ఎడతెరపి లేని వర్షం

*** అత్యధికంగా టేకులపల్లిలో 39.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు**

*** స్కూళ్లకు సెలవు ప్రకటించిన జిల్లా కలెక్టర్ అంకిత్**

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా వ్యాప్తంగా బుధవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరపిలేని మోస్తారు వర్షం కురుస్తోంది. వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా ప్రజా జీవనానికి అంతరాయం కలిగింది. ఇళ్ల నుంచి ప్రజలు బయటకు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. రోడ్లన్నీ జలమయం కావడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు పలు హెచ్చరికలు జారీ చేశారు. అవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని ప్రజలకు సూచించారు.



జిల్లాలోని టేకులపల్లి మండలంలో అత్యధికంగా 39.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు ప్రకటించారు. జూలూరుపాడులో 38.8, చండ్రుగొండలో 35.3, సుజాతనగర్‌లో 32.5, చుంచుపల్లిలో 27.3, ఇల్లందు, అశ్వారావుపేటలలో 21.0, ఆళ్లపల్లిలో 19.0, దమ్మపేటలో 18.0 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలోని చెరువులు, కుంటలకు పెద్ద ఎత్తున వర్షపు నీరు వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతంలోనూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గోదావరి నదీ ప్రవాహం పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు గోదావరి పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. జిల్లా ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

– పాఠశాలలకు సెలవు ప్రకటించిన కలెక్టర్

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని అన్ని రకాల విద్యా సంస్థలకు బుధ, గురు వారాల్లో రెండురోజులపాటు జిల్లా కలెక్టర్ అంకిత్ సెలవు ప్రకటించారు. వర్షాల కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా సెలవులు ఇచ్చారు. అన్ని మండలాల విద్యాశాఖాధికారులు పరిస్థితులను సమీక్షించాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్నిపాఠశాలలు ఆదేశాలను పాటించాలని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా పాఠశాలలకు సెలవు నిర్ణయం తీసుకోవడంలో అలస్యం కావడంతో అప్పటికే అనేక మంది విద్యార్థులు వర్షంలో ఇబ్బందులు పడుతూ పాఠశాలలకు వెళ్లాల్సి వచ్చింది.

యాదగిరి గుట్ట సభను జయప్రదం చేయాలి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద,చలో యాదగిరి గుట్ట పోస్టర్ ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో,బుధవారం ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా, తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి, జిల్లాలోని వివిధ మండలాల ఉద్యమకారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా, జిల్లా అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,టి యు ఎఫ్ 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని కోరారు.చీమ శ్రీనన్న నాయకత్వంలో జరిగే,చలో యాదగిరి గుట్ట కార్యక్రమానికి,ఇక నాలుగు రోజులే మిగిలి ఉందని తెలిపారు.ఈ నెల 27వ తేదీన జరిగే,ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని, ఉద్యమకారులందరూ సన్నద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర కోకన్వీనర్ వాసిరెడ్డి నర్సింహారెడ్డి,రాష్ట్ర కార్యదర్శి సోమారాపు వీరాస్వామి,జిల్లా సంయుక్త కార్యదర్శి పెరుమాండ్ల చంద్రమౌళి గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శులు కొదాటి వెంకన్న,కుంభం ప్రశాంత్,జిల్లా కోశాధికారి కొండా వెంకన్న,అయోధ్య రామయ్య, బయ్యారం మండల ప్రధాన కార్యదర్శి గుండాగాని రామనాధం, కాజామియా,దండెం వెంకన్న,కాసం ఉప్పల్ రెడ్డి, నానబాల వెంకన్న, గోపాల్,భూక్యా సక్రు, మోతీలాల్,శివ తదితరులు పాల్గొన్నారు.

తిర్యాణి మండలంలో కలెక్టర్ కె.హరిత విస్తృత తనిఖీలు


*** వైద్యం, విద్య, ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి**



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజాస్ఫూర్తి: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. బుధవారం తిర్యాణి మండలంలోని గిన్నెదరి, రొంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి, హాజరు పట్టిక, ఆపరేషన్ థియేటర్, మందుల నిల్వ గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ముందస్తు అనుమతి లేకుండా రొంపల్లి వైద్యాధికారి గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ,సదరు అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఫోన్ ద్వారా ఆదేశించారు. జ్వరాలు, అంటువ్యాధులు వ్యాపించకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవాలని, నెలలు నిండిన గర్భిణులను సురక్షిత ప్రసవాల కోసం ముందే సమీప కేంద్రాలకు తరలించాలని సూచించారు.అనంతరం రొంపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (హియరింగ్) ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, నిర్ణీత గడువులోగా అర్హులందరికీ ఓటు హక్కు కల్పించి అనర్హుల పేర్లను తొలగించాలని స్పష్టం చేశారు. పాఠశాలలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజన నాణ్యత, విద్యాబోధనను పరిశీలించడంతో పాటు విద్యార్థుల పఠనా సామర్థ్యాలను పరీక్షించి వారికి చాక్లెట్లు పంపిణీ చేశారు. విజయనగర్‌లోని జంగుబాయి మహిళా సమాఖ్య కార్యాలయాన్ని సందర్శించి, విద్యార్థుల యూనిఫాం కుట్టుపనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని చెప్పారు. అలాగే మెప్రంగూడలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి ఆదివాసీల ఇళ్ల గోడలపై వేసిన సాంప్రదాయ ముగ్గులను చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో నగేష్, ఏపీఎం శ్రీనివాస్, స్థానిక అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలి


*** బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి**



బాలానగర్, ప్రజాస్ఫూర్తి: ఈ నెల 25న నిర్వహించనున్న గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు భక్తులు, మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి కోరారు. శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ కోసం సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో 200 మందికి పైగా సిబ్బందిని మోహరించనున్నట్లు తెలిపారు.మండపాల వద్ద అన్నదానం, లడ్డూ వేలం తదితర కార్యక్రమాలను వీలైనంత త్వరగా పూర్తి చేసి, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలమధ్య శోభాయాత్ర ప్రారంభించి, నిర్ణీత నిమజ్జన ప్రాంతాలకు త్వరగా చేరుకోవాలని సూచించారు. విగ్రహాల తరలింపు మార్గంలో విద్యుత్ తీగలు, చెట్ల కొమ్మలు, ఇతర అడ్డంకులు ఉంటే ముందుగానే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.శోభాయాత్రలో హైకోర్టు ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. విగ్రహాల తరలింపు వాహనాల ఫిట్‌నెస్‌ను ముందుగానే తనిఖీ చేసుకోవడంతో పాటు, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన అనుభవజ్ఞులైన డ్రైవర్లనే నియమించాలన్నారు. ప్రతి విగ్రహం వెంట బాధ్యత కలిగిన నిర్వాహకులు ఉండాలని, రహదారులపై వాహనాలను అడ్డంగా నిలిపి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించవద్దని సూచించారు.నిమజ్జన సమయంలో భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టామని ఏసీపీ తెలిపారు. ప్రధాన చెరువుల వద్ద ప్రత్యేక నైపుణ్యం కలిగిన ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. క్రేన్ల కింద ఎవరూ నిలబడరాదని, చెరువులు, ట్యాంకుల్లోకి ఎవరూ నేరుగా దిగరాదని సూచించారు. పూజా సామగ్రి, పూలను నీటిలో వేయకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.నిమజ్జనం పూర్తయ్యే వరకు పోలీసుల సూచనలను పాటిస్తూ, మత సామరస్యాన్ని కాపాడుతూ శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

పండుగలు ఐక్యమత్యానికి చిహ్నాలు

*** వాసిరెడ్డి మురళి**



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : చుంచుపల్లి మండలంలోని రాం నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వినాయక మండపమును విద్యానగర్ కాలనీ ఉపసర్పంచ్ వాసిరెడ్డి మురళి , కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ నూతలపాటి అప్పారావు మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సల్ల వేణు , రామారావు , ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

స్టీల్ పరిశ్రమలో ఐటీ సోదాలు



నర్సాపూర్ ,ప్రజాస్ఫూర్తి: హత్నూర మండలం చందాపూర్ గ్రామ శివారులోని వీఎస్‌పీ ఇస్పాత్ ప్రైవేట్ లిమిటెడ్ స్టీల్ పరిశ్రమలో ఆదాయపు పన్ను శాఖ అధికారులు బుధవారం సోదాలు నిర్వహిస్తున్నారు.బుధవారం తెల్లవారుజామున సుమారు 5 గంటల నుంచే అధికారులు పరిశ్రమలోకి చేరుకుని తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. పరిశ్రమకు సంబంధించిన పలు రికార్డులు, పత్రాలను అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.అయితే ఈ సోదాలు ఏ అంశానికి సంబంధించి నిర్వహిస్తున్నారనే విషయంపై అధికారులు అధికారికంగా ఎలాంటి సమాచారం వెల్లడించలేదు. ఉదయం నుంచి సోదాలు కొనసాగుతుండటంతో పరిశ్రమ పరిసరాల్లో ఆసక్తి నెలకొంది.సోదాలు పూర్తయిన అనంతరం అధికారులు వెల్లడించే వివరాల ఆధారంగా పూర్తి సమాచారం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ఐటీ సోదాలకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

అకాల వర్షంతో నేలకొరిగిన భారీ చెట్టు తొలగింపు



ప్రజాస్ఫూర్తి ,జన్నారం: పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం రోజున కురిసిన అకాల వర్షం కారణంగా ఎంఆర్ఎఫ్ షోరూమ్ సమీపంలో భారీ చెట్టు నేలకొరిగింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ స్పందించి, సంబంధిత సిబ్బందిని అప్రమత్తం చేసి చెట్టును తొలగించే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ , ఎలక్ట్రిసిటీసిబ్బంది, పంచాయతీ కార్యదర్శి రెగొండ రాహుల్ మరియు ఇతర సిబ్బంది పాల్గొని, రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చెట్టును తొలగించారు.విషయం తెలిసిన వెంటనే స్పందించిన అధికారులకు సర్పంచ్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

లోతొర్రే అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం



ప్రజాస్ఫూర్తి ,జన్నారం : జన్నారం మండలంలోని లోతొర్రే అంగన్వాడీ కేంద్రం లో పోషణ మాసం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం రోజున గర్భిణీ కి శ్రీమంతం చేశారు...ఈ కార్యక్రమానికి జన్నారం ఐసిడిఎస్ సూపర్ వైసర్ పి.వాణి హాజరై ఆమె మాట్లాడుతూ గర్భిణీ గా ఉన్నప్పుడు పౌష్టికాహారం తో పాటు తగు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి,అలాగే అదనపు ఆహారం తో పాటు అదనపు విశ్రాంతి తీసుకోవాలని,అలా తీసుకుంటేనే తల్లికి ,బిడ్డకి శ్రేయస్కరం అని చెప్పడం జరిగింది.తర్వాత ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తో పాటు పరిసరాల పరిశుభ్రత , వ్యక్తిగత పరిశుభ్రత చేతులు కడుక్కోవడం (హ్యాండ్ వాష్ టెక్నిక్స్) మొదలగునవి నేర్పారు.ఈ కార్యక్రమంలో లోతొర్రే ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కుమార స్వామి, అంగన్వాడీ టీచర్స్ కవిత,కమల,గర్భిణీ,బాలింతలు,పిల్లలు తది తరులు పాల్గొన్నారు

కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్‌ను సందర్శించనున్న ఎమ్మెల్యే పల్లా

*** మాజీ మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్‌తో కలిసి పరిశీలన.**

జనగామ, ప్రజాస్ఫూర్తి : తెలంగాణలోని థర్మల్ పవర్ స్టేషన్ల లో జరుగుతున్న పరిణామాలపై వాస్తవాలను తెలుసుకు నేందుకు బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చే సిన ఆరు బృందాలు నేడు వివిధ పవర్ స్టేషన్లను సందర్శించనున్నాయి. ఇందు లో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజే శ్వర్‌రెడ్డి మాజీ మంత్రులు ఎర్రబెల్లి ద యాకర్‌రావు, సత్యవతి రాథోడ్‌తో కలి సి భూపాలపల్లి జిల్లాలోని కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్ ను సందర్శించను న్నారు. ఈ సందర్భంగా పవర్ స్టేషన్ లోని పరిస్థితులను పరిశీలించి, అక్కడి పరిణామాలపై వాస్తవాలను తెలుసుకోనున్నారు.

బాచుపల్లిలో అక్రమ భవనంపై చర్యలు తీసుకోవాలి

* **జీ+2 అనుమతికి విరుద్ధంగా వాణిజ్య దుకాణాల నిర్మాణం?**
* **సెట్‌బ్యాక్‌లు, ఎల్‌ఆర్‌ఎస్‌పై సమగ్ర విచారణకు రమణి మాల్యాల డిమాండ్**



ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్:బాచుపల్లి లెజెండ్ ఎస్టేట్‌లోని శ్రీ రామరాజు రెసిడెన్సీలో భవన నిర్మాణం, వాణిజ్య వినియోగం, ఎల్‌ఆర్‌ఎస్ మంజూరుపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ఉల్లంఘనలు తేలితే చర్యలు తీసుకోవాలని కోరుతూ రమణి మాల్యాల సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్లు 133, 135, ప్లాట్ నంబర్లు 23, 24లో సుమారు 603 గజాల స్థలంలో 2019 మార్చి 12న గ్రామపంచాయతీ ద్వారా జీ+2 నివాస భవనానికి అనుమతి పొందినట్లు పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం అనుమతులకు విరుద్ధంగా వాణిజ్య దుకాణాలు నిర్మించి వినియోగిస్తున్నారా? తప్పనిసరి సెట్‌బ్యాక్‌లు పాటించారా? అనే అంశాలపై క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని కోరారు.నివాస భవన నిర్మాణానికి అనుమతి ఉన్నప్పటికీ అదే భవనంలో వాణిజ్య దుకాణాలు నిర్మించి అద్దెకు ఇచ్చి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మంజూరైన నిర్మాణ ప్రణాళికకు అనుగుణంగానే భవనం ఉందా? వాణిజ్య వినియోగానికి అవసరమైన అనుమతులు ఉన్నాయా? అనే అంశాలను అధికారులు నిర్ధారించాలని కోరారు.భవన నిర్మాణంలో ముఖ్యంగా పశ్చిమ వైపు తప్పనిసరి ఖాళీ స్థలం వదిలారా లేదా అనే అంశంపై అనుమానాలు ఉన్నాయని రమణి మాల్యాల పేర్కొన్నారు. ముందుభాగం, వెనుకభాగం, తూర్పు, పశ్చిమ వైపుల సెట్‌బ్యాక్‌లతోపాటు పార్కింగ్, ఓపెన్ స్పేస్ తదితర అంశాలను మంజూరైన ప్రణాళికతో పోల్చి అధికారికంగా కొలతలు తీసుకోవాలని కోరారు. నిర్మాణంలో అనుమతులకు విరుద్ధంగా మార్పులు ఉన్నట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సదరు స్థలానికి సంబంధించిన ప్రొసీడింగ్ నంబర్ 12955/ఎల్‌పీఎస్/హెచ్‌ఎండీఏ/పీఎల్‌జీ/2008 ద్వారా ఎల్‌ఆర్‌ఎస్ ఏ ప్రాతిపదికన మంజూరైందనే అంశంపైనా పూర్తి స్థాయి విచారణ జరపాలని రమణి మాల్యాల కోరారు. అసలు లేఅవుట్ అనుమతి పరిస్థితి, ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తు, మంజూరు తేదీలు, సాంకేతిక పరిశీలన, సంబంధిత అధికారుల ధ్రువీకరణ తదితర అంశాలను అసలు దస్త్రాల ఆధారంగా పరిశీలించాలని పేర్కొన్నారు. అలాగే 2010 అక్టోబర్ 30 నాటి లేఅవుట్, ఎల్‌ఆర్‌ఎస్ రికార్డులు, లేఅవుట్ అనుమతి స్థితిని పరిశీలించి, ఎల్‌ఆర్‌ఎస్ మంజూరు సమయంలో నిబంధనలు పాటించారా లేదా నిర్ధారించాలని కోరారు. విచారణలో నిబంధనల ఉల్లంఘన, వాస్తవాల దాచివేత లేదా తప్పుడు సమాచారం ఇచ్చినట్లు తేలితే వర్తించే చట్టం ప్రకారం ఎల్‌ఆర్‌ఎస్‌ను రద్దు లేదా ఉపసంహరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భవనంలోని నివాస ఫ్లాట్ల విక్రయం, వాణిజ్య దుకాణాల



అద్దె వినియోగంపైనా అధికారులు విచారణ జరపాలని ఫిర్యాదులో కోరారు. భవన అనుమతి, మంజూరైన నిర్మాణ ప్రణాళిక, వాస్తవ నిర్మాణం, వినియోగానికి సంబంధించిన అనుమతులు, ఆస్తి పన్ను వివరాలు, భూమి వినియోగం తదితర అంశాలను పరిశీలించాలని పేర్కొన్నారు. స్థలాన్ని అధికారులు స్వయంగా సందర్శించి ప్లాట్ విస్తీర్ణం, నిర్మిత విస్తీర్ణం, అంతస్తుల సంఖ్య, సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్, ఓపెన్ స్పేస్, వాణిజ్య దుకాణాలు, నివాస ఫ్లాట్లు, మంజూరైన ప్రణాళికతో వాస్తవ నిర్మాణంలోని వ్యత్యాసాలను అధికారికంగా కొలిచి నివేదిక రూపొందించాలని రమణి మాల్యాల కోరారు. విచారణలో వెల్లడైన అంశాలు, తీసుకున్న చర్యలను లిఖితపూర్వకంగా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

కాగితం మైదాతో వినాయకుని తయారు చేయడం అభినందనీయం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: విఘ్నేశ్వరుని ఆశీస్సులతో విఘ్నాలన్ని తొలగిపోవాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ అన్నారు. బుధవారం సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని కుడకుడలో మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మ సైదులు కుమారుడు విఘ్నేష్ న్యూస్ పేపర్, గడ్డి, మైదాతో తయారు చేసిన పది అడుగుల వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మ సైదులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు నీటిని కాలుష్యం కాకుండా కాపాడడానికి న్యూస్ పేపర్, గడ్డి, మైదాతో వినాయకుని విగ్రహాన్ని తయారుచేసిన విఘ్నేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొరిశెట్టి లక్ష్మాది, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, అబ్దుల్ రహీం, ఎలిమినేటి అభినయ్, కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, నాగు నాయక్, బొడ్డు సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యాక్షన్ ప్లాన్ రూపొందించి, స్వచ్ఛమైన నీరు అందించాలి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : జిల్లాలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా, ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశించినట్లు తెలిపారు.బుధవారం,కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో,మిషన్ భగీరథ,ఇంట్రా,గ్రిడ్,స్థానిక సంస్థల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో,సాగునీరు,తాగునీటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా,జిల్లాలో ఉన్న 1477 ఓహెచ్‌ఆర్ ల ద్వారా, ఇతర వనరుల ద్వారా తాగునీరు అందించేందుకు, యాక్షన్ ప్లాన్ రూపొందించాలని సూచించారు.ఇంకా నీరు అందని గ్రామాలు, పట్టణాల వివరాలను వెంటనే ఇవ్వాలని,వారికి ఇతర వనరుల ద్వారా తాగునీరు అందించాలని ఆదేశించారు.నిత్యం అప్రమత్తంగా ఉంటూ,స్వచ్ఛమైన నీరు వచ్చేలా, మున్సిపల్ పరిధిలో వార్డుల వారీగా, గ్రామ పంచాయతీలలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు.క్షేత్ర స్థాయిలో సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని,నీటి సరఫరాలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా, ముందస్తుగా సంబంధిత శాఖకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈ సమావేశంలో, అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు, హౌసింగ్ పీడీ పురుషోత్తం,మిషన్ భగీరథ ఈఈలు బి. మాణిక్యరావు, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

నిజాం చెరువులో వినాయక నిమజ్జనం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నిజాం చెరువులో, వినాయక నిమజ్జనోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు.య భక్తులు తీసుకువచ్చిన గణపతి విగ్రహాలను, క్రేన్ సహాయంతో, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నీటి తెప్పలపైకి తీసుకెళ్లి, నిమజ్జనం చేశారు. నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు,అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని నిమజ్జన పాయింట్ల వద్ద, మండలాల వారీగా ప్రత్యేక అధికారులను కేటాయించినట్లు వెల్లడించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, తాగునీరు,వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసు,రెవెన్యూ, మున్సిపల్,విద్యుత్, ఇరిగేషన్, మత్స్య శాఖ,ఆర్ అండ్ బి, ఫైర్ శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించారని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన గణనాథుల విగ్రహాలను,భక్తులు పూజలు,భజనలు, కోలాటాలు,డప్పు వాయిద్యాల నడుమ, ఊరేగింపుగా చెరువు వద్దకు తీసుకువచ్చి, నిమజ్జనం చేశారు..ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్,ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు,మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి, మున్సిపల్ కమిషనర్ వినోద్, తహసిల్దార్ రాజేశ్వరరావు,సీపీఓ శ్రీనివాసరావు,జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

: డీసీపీ రాజమహేంద్ర నాయక్



లింగాల ఘణపురం/జనగామ, ప్రజా స్ఫూర్తి : గణేశ్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా వెస్ట్ జోన్ పరిధిలో 600 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీసీపీ రాజమహేంద్ర నాయక్ తెలిపారు. మండలం నెల్లుట్ల చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను డీసీపీ మండ ల సబ్ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్ తో క లిసి పరిశీలించారు.వరంగల్ సీపీ శ్వేతా రెడ్డి ఆదే శాల మేరకు భద్రతా చర్యలు చేపట్టిన ట్లు తెలిపారు. భక్తులు,ప్రజలు పోలీసు లకు సహకరిస్తూ నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణం లో నిర్వహించు కోవాలని డీసీపీ సూచిం చారు.

మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభం

– తుమ్మల చెరువుకు గోదావరి జలాలు విడుదల చేసిన మంత్రులు తుమ్మల, పొంగులేటి



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:రైతుల చిరకాల స్వప్నాన్ని సాకారం చేస్తూ అశ్వాపురం మండలం మారేళ్లపాడులో ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు బుధవారం ప్రారంభించారు. మరేళ్లపాడు పథకం పంపులను ఆన్ చేసి గోదావరి జలాలను తుమ్మల చెరువుకు విడుదల చేసి పథకాన్ని జాతికి అంకితం చేశారు. అనంతరం గొందిగూడెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ సుమారు రూ.610 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ పథకం ద్వారా తొలి విడతలో 4,300 ఎకరాలకు, దశలవారీగా అశ్వాపురం మండలంలో సుమారు 23 వేల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు చెప్పారు. తుమ్మల చెరువుకు గోదావరి జలాలు అందించాలన్న అశ్వాపురం ప్రాంత రైతుల చిరకాల కోరిక నెరవేరిందన్నారు. సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి అవసరమైన అదనపు నిధులను ముఖ్యమంత్రి మంజూరు చేశారన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేదలు, రైతులు, గిరిజనులు, మహిళలు, నిరుద్యోగులు, యువత సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గత 30 నెలల్లో సుమారు 72 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు చెప్పారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా ఎస్పి రోహిత్ రాజు, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ , నీటిపారుదల శాఖ ఎస్ ఈ శ్రీనివాస రెడ్డి, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


షాద్ నగర్ బాల్ గణేష్ మండపంలో ఘనంగా వినాయక పూజలు



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్: షాద్‌నగర్ పట్టణంలోని రామ్ మందిర్‌లో రాజస్థానీ సేవా సంఘ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాల్ గణేష్ మండపంలో బుధవారం ఘనంగా వినాయక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ ప్రత్యేక పూజల్లో పాల్గొని గణనాథుడిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతోకలిసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.ఎంపీ డీకే అరుణ వెంట బీజేపీ నాయకులు అందె బాబయ్య, శ్రీవర్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ప్రత్యేక పూజల అనంతరం ఎంపీ డీకే అరుణ, రాధ్యే శ్యామ్ గౌర్ నివాసంలో ఏర్పాటు చేసిన తేనేటీ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజస్థానీ సేవా సంఘ్ అధ్యక్షులు భావన్ లాల్, మాజీ అధ్యక్షులు కైలాష్ సర్వీ, రాజేందర్ గౌర్, అనిల్ సర్వీ, హరి ప్రసాద్, బీర్బల్, వినయ్, దినేష్, రాహుల్ శర్మ, అఖిలేష్, రాజు ప్రేమ్, బీజేపీ నాయకులు వెంకటేష్ గుప్తా, కౌన్సిలర్ అశోక్, చెట్ల వెంకటేష్, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి అండగా ప్రజల సమస్యలకు భరోసాగా

* **మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**





మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : ప్రజా జీవితంలో పదవులు వస్తుంటాయి.. పోతుంటాయి. కానీ ప్రజలతో ఏర్పడిన అనుబంధం, కష్టకాలంలో అండగా నిలిచిన జ్ఞాపకాలు మాత్రం చిరస్థాయిగా నిలిచిపోతాయి. మహబూబాబాద్ రాజకీయాల్లో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పేరును మహబూబాబాద్ జిల్లా ప్రజలు ఇదే కోణంలో గుర్తు చేసుకుంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజలకు చేరేలా తన వంతు కృషి చేశారని జిల్లా ప్రజలు పేర్కొంటున్నారు.

*** పేదల కోసం సంక్షేమం ప్రజల కోసం పోరాటం**

పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎంతో ముఖ్యమైనవి. వృద్ధాప్యం, వితంతుత్వం, దివ్యాంగత్వం వంటి పరిస్థితుల్లో కుటుంబానికి ఆర్థిక భరోసాగా నిలిచే ఆసరా పింఛన్లు, రైతులకు పెట్టుబడి సహాయం అందించే రైతుబంధు,రైతు కుటుంబాలకు భరోసా కల్పించే రైతుబీమా, పేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించే కల్యాణలక్ష్మి వంటి పథకాలు గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో అమలు చేయబడ్డాయి. మహబూబాబాద్ నియోజకవర్గంలో ఈ పథకాల ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలు ఉన్నాయి. పథకాలు కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన ప్రజలకు చేరేలా ప్రజాప్రతినిధిగా శంకర్ నాయక్ చొరవ తీసుకున్నారని మహబూబాబాద్ జిల్లా ప్రజలు పేర్కొంటున్నారు.

*** అనారోగ్యంతో బాధపడే కుటుంబాలకు భరోసా**

పేద కుటుంబానికి అనారోగ్యం వస్తే అది ఆ కుటుంబాన్ని ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతీస్తుంది. ఆసుపత్రి ఖర్చులు భరించలేని పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయనిధి వంటి పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. శంకర్ నాయక్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా చొరవ చూపినట్లు అప్పటి వార్తా కథనాలు పేర్కొన్నాయి.ప్రజల నుంచి వినతులు స్వీకరించడం, సంబంధిత అధికారులతో మాట్లాడటం, ప్రభుత్వ సహాయం పొందేందుకు అవసరమైన ప్రక్రియలో సహకరించడం వంటి చర్యల ద్వారా పేద కుటుంబాలకు అండగా నిలిచారని మహబూబాబాద్ జిల్లా ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు.

పేదల ఇంటి కలకు తోడ్పాటు

సొంత ఇల్లు అనేది ప్రతి పేద కుటుంబం కల. ఆ కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన గృహ నిర్మాణ పథకాల అమలులోనూ ప్రజాప్రతినిధుల పాత్ర కీలకంగా ఉంటుంది. మహబూబాబాద్ నియోజకవర్గంలోని పేద కుటుంబాలకు ప్రభుత్వ గృహ పథకాల ప్రయోజనాలు అందేలా శంకర్ నాయక్ తన వంతు కృషి చేశారని జిల్లా ప్రజలు పేర్కొంటున్నారు.ఇల్లు లేని పేద కుటుంబం ప్రభుత్వ పథకం ద్వారా ఇల్లు పొందినప్పుడు ఆ కుటుంబంలో కలిగే ఆనందం, భద్రత ఎంతో విలువైనది. అలాంటి కుటుంబాలకు ప్రభుత్వం అందించిన సహాయాన్ని ప్రజలకు చేరవేయడంలో శంకర్ నాయక్ పాత్ర ఉందని జిల్లా ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు.

రైతు సంక్షేమానికి ప్రాధాన్యం

మహబూబాబాద్ జిల్లా ప్రధానంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం. రైతు కుటుంబాల సమస్యలు, వ్యవసాయానికి సంబంధించిన అంశాలు, పెట్టుబడి అవసరాలు, పంటల పరిస్థితులు వంటి విషయాలు గ్రామీణ ప్రజల జీవితాలతో నేరుగా ముడిపడి ఉంటాయి.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు, రైతుబీమా వంటి కార్యక్రమాలు అమలయ్యాయి. రైతులకు ప్రభుత్వం అందించిన ప్రయోజనాలు గ్రామస్థాయిలో అర్హులైన రైతులకు చేరేలా ప్రజాప్రతినిధిగా శంకర్ నాయక్ చొరవ చూపారని జిల్లా ప్రజలు పేర్కొంటున్నారు.

*** మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు అండ**

సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా బలహీనంగా ఉన్న వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఒక ముఖ్యమైన భరోసా. ముఖ్యంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు వంటి వారికి ఆసరా పింఛన్లు కుటుంబ ఆర్థిక పరిస్థితుల్లో కొంత ఉపశమనాన్ని కల్పించాయి.లబ్ధిదారులకు పింఛన్లు, పెంపు వంటి కార్యక్రమాల్లో శంకర్ నాయక్ పాల్గొన్నట్లు అప్పటి వార్తా కథనాలు వెలువడ్డాయి. పేదల సంక్షేమం విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ప్రజలకు వివరించడం, లబ్ధిదారులకు ప్రయోజనం అందేలా చూడటం వంటి అంశాల్లో ఆయన చొరవ చూపారని జిల్లా ప్రజలు పేర్కొంటున్నారు.

*** పదవి కంటే ప్రజలే ముఖ్యమనే భావన**

రాజకీయాల్లో పదవి ఉన్నప్పుడు ప్రజల మధ్య ఉండటం ఒక బాధ్యత. కానీ పదవి కోల్పోయిన తర్వాత కూడా ప్రజలతో అనుబంధాన్ని కొనసాగించడం ప్రజా జీవితంలో ముఖ్యమైన అంశంగా జిల్లా ప్రజలు భావిస్తున్నారు.మాజీ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ప్రజా సమస్యలపై స్పందిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, పేద కుటుంబాలకు తన వంతు సహాయం చేయాలనే ప్రయత్నం కొనసాగిస్తున్నారని మహబూబాబాద్ జిల్లా ప్రజలు పేర్కొంటున్నారు. అందుకే మహబూబాబాద్ ప్రాంతంలోని ప్రజలు శంకర్ నాయక్‌ను అధికారిక పదవితో కాకుండా ఆప్యాయంగా "మన శంకరన్న" అని పిలుచుకుంటున్నారు

*** అభివృద్ధి–సంక్షేమం రెండింటికీ ప్రాధాన్యం**

శంకర్ నాయక్ ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో మహబూబాబాద్ నియోజకవర్గంలో విద్య, వైద్యం, రహదారులు, మౌలిక వసతులు తదితర రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఆయన స్వయంగా పలు సందర్భాల్లో పేర్కొన్నారు.వైద్య, నర్సింగ్ విద్యాసంస్థలు,ఇతర మౌలిక వసతుల అభివృద్ధిని కూడా ఆయన తన హయాంలో జరిగిన కార్యక్రమాలుగా ప్రస్తావించారు.అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలు పేద ప్రజలకు చేరడం కూడా సమానంగా ముఖ్యమని జిల్లా ప్రజలు పేర్కొంటున్నారు. ఒకవైపు గ్రామాలకు మౌలిక సదుపాయాలు, మరోవైపు పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమం అందడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని వారు భావిస్తున్నారు.

ప్రజల జ్ఞాపకాల్లో శంకరన్న

రాజకీయ నాయకుడి పనితీరును కేవలం పదవీకాలంతో మాత్రమే కొలవలేమని జిల్లా ప్రజలు అంటున్నారు. ప్రజల కష్టసుఖాల్లో ఎంతవరకు భాగస్వామి అయ్యారు? పేద కుటుంబాలకు ఎంతవరకు అండగా నిలిచారు? ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అర్హులకు చేరేలా ఎంతవరకు కృషి చేశారు? అనే అంశాలే ప్రజల జ్ఞాపకాల్లో ఎక్కువకాలం నిలుస్తాయని వారు పేర్కొంటున్నారు.ఈ కోణంలోనే మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌ను పేదల పక్షాన నిలిచిన నాయకుడిగా మహబూబాబాద్ జిల్లా ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు.ప్రభుత్వం పథకాలు రూపొందిస్తుంది.. అధికారులు అమలు చేస్తారు..కానీ ఆ పథకాల ప్రయోజనం చివరి లబ్ధిదారుడి ఇంటి గడప దాటేలా ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవడం కూడా ఎంతో అవసరం. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహబూబాబాద్ ప్రాంతంలో అమలైన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో శంకర్ నాయక్ తన వంతు పాత్ర పోషించారని మహబూబాబాద్ జిల్లా ప్రజలు పేర్కొంటున్నారు.

నిబంధనల మేరకే ఓటరు సవరణ

*** ఆర్డీవో రమాదేవి**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: మెదక్ ఆర్డీఓ రమాదేవి అధ్యక్షతన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ, బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఈవో, తెలంగాణ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జారీ చేసిన సూచనలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.ముఖ్యంగా, కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకునే సందర్భంలో డిక్లరేషన్ ఫారం సమర్పించడం తప్పనిసరి అని తెలిపారు.అలాగే ఫారం 6, ఫారం 7 మరియు ఫారం 8లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల ప్రాసెసింగ్, పరిశీలన మరియు డిస్పోజల్ స్థితిగతులపై సమావేశంలో చర్చించారు. పెండింగ్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, సకాలంలో పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా సమీక్షించారు.సర్ లో భాగంగా 34మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మ్యాపింగ్ కాని ఓటర్లు మరియు అనామలీస్‌కు సంబంధించి జారీ చేసిన నోటీసులపై నిర్వహించిన హియరింగ్స్, వాటి డిస్పోజల్ , ప్రస్తుత స్థితిగతులపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆర్డీఓ రమాదేవి కోరారు.

జాతీయ మోటార్‌సైకిల్ రేసింగ్‌లో సిద్దెంకి యువకుడి సత్తా

చెన్నైలో జరిగిన ఛాంపియన్‌షిప్‌లో ప్రథమ స్థానం.



జనగామ ప్రజాస్ఫూర్తి : జాతీయ స్థాయి మోటార్‌సైకిల్ రేసింగ్ ఛాంపియన్‌షిప్ లో జనగామ జిల్లా సిద్దెంకి గ్రామానికి చెందిన బీదాని రాజేందర్ సత్తా చాటా రు. చెన్నైలోని మద్రాస్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో సెప్టెంబర్ 11,12,13 తేదీ ల్లో నిర్వహించిన ఇండియన్ నేషనల్ మోటార్‌సైకిల్ రేసింగ్ ఛాంపియన్‌షిప్ -2026లో ఆయన ప్రతిభ కనబరిచా రు. టీవీఎస్ అర్.అర్ 310 ఓఎంసీ ఎక్స్‌ట్రీ కేటగిరీ - రౌండ్ 2, రేస్ 1లో రాజేందర్ ప్రథమ స్థానంలో నిలిచి విజ యం సాధించారు. జాతీయ స్థాయి పో టీలో విజయం సాధించడంతో సిద్దెంకి గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, స్నేహి తులు హర్షం వ్యక్తం చేశారు. రాజేందర్ సిద్దెంకి గ్రామానికి చెందిన రవీందర్ కు మారుడు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గానుపాడు గ్రామానికి చెందిన తన ఆత్మీయుడు కన్నెబోయిన ప్రవీణ్ అన్నకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నట్లు రాజేందర్ తెలిపారు. “ఈ విజయం నా ప్రవీణ్ అన్నకు అంకితం. ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ నాతోనే ఉంటాయి” అంటూ భావోద్వేగానికి గురయ్యారు.

నిత్య జీవితంలో ఆయుర్వేద జీవన విధానం అలవర్చుకోవాలి

: డాక్టర్ అంజిరెడ్డి.



జనగామ, ప్రజాస్ఫూర్తి: నిత్య జీవితం లో ఆయుర్వేద జీవన విధానాన్ని అల వర్చుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం తో పాటు దీర్ఘాయుష్షును పొందవచ్చని వేద ఆయుర్వేదిక్ పంచకర్మ వెల్నెస్ సెం టర్ నిర్వాహకులు, ప్రముఖ ఆయుర్వే ద వైద్యులు డాక్టర్ అంజిరెడ్డి అన్నారు.బుధవారం జిల్లా కేంద్రం లోని వేద ఆ యుర్వేదిక్ పంచకర్మ వెల్నెస్ సెంటర్‌లో విశ్వ ఆయుర్వేద పరిషత్ ఆధ్వర్యంలో డాక్టర్ అంజిరెడ్డి నేతృత్వంలో 11వ జా తీయ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భా గంగా సామాజిక బాధ్యతలో భాగంగా ఉచిత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చే శారు. డాక్టర్ అంజిరెడ్డి, డాక్టర్ శ్రావ్య, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమా న్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో ఆయుర్వేదంపై అవగాహన పెంచడం తో పాటు సామాజిక సేవా దృక్పథంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు తె లిపారు. శిబిరంలో 20 మంది యువకు లు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.రక్త దాతలకు నిర్వాహకులు ప్రశంసాపత్రా లు అందజేసి అభినందించారు. కార్యక్ర మంలో ఆసుపత్రి సిబ్బంది,విశ్వ ఆయు ర్వేద పరిషత్ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

న్యూ ప్రశాంత్ నగర్ లో 52, వేల116 రూపాయలు పలికిన లడ్డూ



శేరిలింగంపల్లి, ప్రజాస్ఫూర్తి : శేర్లింగంపల్లి పరిధి మియాపూర్ న్యూ ప్రశాంత్ నగర్ కాలనీ వెల్ఫేర్ అ సో సి యే ష న్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడికి 7రోజులు పాటు పూ జలు ని ర్వహిం చా రు. నిమజ్జనం రోజున గణేష్ లడ్డూ వేలం పాట చేపట్టారు. ఈ లడ్డూను కాలనీ అధ్యక్షులు ఉదయ్ కుమార్ గౌడ్ 52వేల 116 రూపాయలకు కైవాసం చేసుకున్నారు. ప్రతి ఏటా సంప్రదాయంగా నిర్వహించే వేలం పాటలో లడ్డును కైవాసం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని ఉదయకుమార్ గౌడ్ తెలిపారు. లడ్డు వేలంలో పాడుకోవడం వల్ల మంచి జరుగుతుందని నమ్మకంతో ప్రతి ఒక్కరు ఆసక్తి చూపిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రాంబాబు, రంగారావు, రవీందర్ రెడ్డి, చక్రపాణి రెడ్డి, సుధాకర్ రెడ్డి తో పాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన సమాజానికి పోషకాహారమే ముఖ్యం

*** కౌన్సిలర్ సుమయ్య తబస్సు ము షఫీక్ అహ్మద్**

భువనగిరి, ప్రజాస్ఫూర్తి: భువనగిరి లోని బంజారాహిల్స్ కాలనీలో అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషకాహార వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్యా తబస్సుమ్ షఫీక్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజానికి పునాది మంచి పోషకాహారమేనని అన్నారు. ముఖ్యంగా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, మహిళలు సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. రోజువారీ ఆహారంలో కూరగాయలు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు, పండ్లు, పాలు, గుడ్లు, చిరుధాన్యాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను చేర్చుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలకు పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో చేస్తున్న సేవలను అభినందించారు.ఏసీడీపీఓ యామిని మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం అందేలా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ



సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పోషకాహార ప్రాధాన్యతను ప్రతి కుటుంబానికి వివరించాలని తెలిపారు. పిల్లల ఆరోగ్యం, ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు అందించాలని పేర్కొన్నారు.పోషకాహారంపై అవగాహన పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన తరాన్ని నిర్మించవచ్చని యామిని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మ గారు, అంగన్‌వాడీ టీచర్లు శ్రీలత గారు, వార్డు సభ్యులు బానోత్ జ్యోతి గారు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ముందు గ్రామస్తులు ధర్నా

- దేవస్థానం విషయంలో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపణలు



సంస్థాన్ నారాయణపురం, ప్రజాస్ఫూర్తి: శ్రీ సరళ మైసమ్మ దేవస్థానం వ్యవహారంలో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ సంస్థాన్ నారాయణపురం పోలీస్ స్టేషన్ ఎదుట గ్రామస్తులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లాపురం సర్పంచ్ టేకుల మంజుల దిలీప్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అల్లాపురం గ్రామ పరిధిలోని శ్రీ సరళ మైసమ్మ దేవాలయంలో గత 12ఏళ్లుగా దేవస్థాన కమిటీ ఎన్నిక జరగలేదని పేర్కొన్నారు. ఈ క్రమంలో గ్రామంలో గ్రామసభ పెట్టి కొత్తకమిటీని ఎన్నుకున్న పాలకవర్గంపై వరుస అక్రమ కేసులు బనాయిస్తున్నారంటూ ఆరోపించారు. పాత కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి ఆధిపత్య పోరుకు తోడుగా పోలీసులు ఆయనకే కొమ్ము కాస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు. ఇప్పటివరకు గ్రామ పంచాయతీ పాలకవర్గంతో సహా వందలాది మంది సామాన్య ప్రజలపై వరుసగా కేసులు నమోదు చేసి, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పుతూ మానసిక క్షోభకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయ దర్శనానికి వెళ్లినా కేసులు పెడుతున్నారని, ఆఖరికి చిన్నపిల్లలను, యువకులను జీపుల్లో ఎక్కించుకెళ్లి హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై గత ఆరు నెలలుగా డివిజన్ డీఎస్పీకి ఎన్నిసార్లు విన్నవించినా కాలయాపన చేయడమే తప్ప, ఇరువర్గాలను కూర్చోబెట్టి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. అంతే కాకుండా, సంస్థాన్ నారాయణపురం ఎస్ఐ అమర్యాదగా ప్రవర్తించడాన్ని, భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. అక్రమ కేసులపై తక్షణమే బయటకొచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్ఐకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రూరల్ సీఐ సతీష్ రెడ్డి వచ్చి సర్పంచ్, గ్రామస్తులతో మాట్లాడి వారిని పంపించారు.

- దేవస్థానం విషయంలో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపణలు

సంస్థాన్ నారాయణపురం, ప్రజాస్ఫూర్తి: శ్రీ సరళ మైసమ్మ దేవస్థానం వ్యవహారంలో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ సంస్థాన్ నారాయణపురం పోలీస్ స్టేషన్ ఎదుట గ్రామస్తులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లాపురం సర్పంచ్ టేకుల మంజుల దిలీప్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అల్లాపురం గ్రామ పరిధిలోని శ్రీ సరళ మైసమ్మ దేవాలయంలో గత 12ఏళ్లుగా దేవస్థాన కమిటీ ఎన్నిక జరగలేదని పేర్కొన్నారు. ఈ క్రమంలో గ్రామంలో గ్రామసభ పెట్టి కొత్తకమిటీని ఎన్నుకున్న పాలకవర్గంపై వరుస అక్రమ కేసులు బనాయిస్తున్నారంటూ ఆరోపించారు. పాత కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి ఆధిపత్య పోరుకు తోడుగా పోలీసులు ఆయనకే కొమ్ము కాస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు. ఇప్పటివరకు గ్రామ పంచాయతీ పాలకవర్గంతో సహా వందలాది మంది సామాన్య ప్రజలపై వరుసగా కేసులు నమోదు చేసి, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పుతూ మానసిక క్షోభకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయ దర్శనానికి వెళ్లినా కేసులు పెడుతున్నారని, ఆఖరికి చిన్నపిల్లలను, యువకులను జీపుల్లో ఎక్కించుకెళ్లి హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై గత ఆరు నెలలుగా డివిజన్ డీఎస్పీకి ఎన్నిసార్లు విన్నవించినా కాలయాపన చేయడమే తప్ప, ఇరువర్గాలను కూర్చోబెట్టి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. అంతే కాకుండా, సంస్థాన్ నారాయణపురం ఎస్ఐ అమర్యాదగా ప్రవర్తించడాన్ని, భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. అక్రమ కేసులపై తక్షణమే బయటకొచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్ఐకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రూరల్ సీఐ సతీష్ రెడ్డి వచ్చి సర్పంచ్, గ్రామస్తులతో మాట్లాడి వారిని పంపించారు.

లక్కీ డ్రాలో స్కూటీ గెలుచుకున్న దామోదర్ రెడ్డి



భూపాలపల్లి, ప్రజాస్ఫూర్తి : భూపాల్ పల్లి మున్సిపల్ పరిధి 9వ వార్డు మంజూర్ నగర్‌లోని శ్రీ వినాయక కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లక్కీ డ్రాలో టోకెన్ నంబర్ 144కు చెందిన గోలి దామోదర్ రెడ్డి స్కూటీని గెలుచుకున్నారు. కాలనీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రూ.500 చొప్పున 600 టోకెన్లను విక్రయించి లక్కీ డ్రా నిర్వహించారు. 9వ వార్డు కౌన్సిలర్ అప్పం కిషన్, కాలనీ అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, గౌరవ అధ్యక్షులు సామల లక్ష్మారెడ్డి, తోటపల్లి వైకుంఠం తదితరుల సమక్షంలో డ్రా తీశారు. రెండో బహుమతిగా ఒక గ్రాము బంగారు నాణెం టోకెన్ నంబర్ 105కు చెందిన గుర్రం మనవితా గౌడ్ (పెద్దాపూర్)కు, మూడో బహుమతిగా రెండు తులాల వెండి టోకెన్ నంబర్ 522కు చెందిన సుబ్రహ్మణ్యస్వామికి, నాలుగో బహుమతిగా పట్టుచీర బల్ల మహేందర్, అడ్వకేట్ (జీఎంఆర్ వెంచర్)కు దక్కాయి. విజేతలను కమిటీ ఆధ్వర్యంలో సన్మానించి బహుమతులు అం దజే శా రు . కా ర్య క్ర మం లో ప్రధాన కార్యదర్శి పైతరి మహేష్, కోశాధికారులు పసునూటి సుమన్, పంచనేని రామారావు, కార్యదర్శి చల్ల రవిందర్ రెడ్డి, ముఖ్య సలహాదారు సల్ల సంపత్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కర్రె రాజు, కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

అత్యధిక ధరకు గణేష్ లడ్డు వేలంపాట లో దక్కించుకున్న బెలిదె శ్రీనివాసులు



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: శ్రీ వేదాంత భజన మందిరం గణేష్ లడ్డూని వేలంపాటలో 3,21,000/ కు దక్కించుకున్న పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు కు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి , మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, పెరుమాళ్ల అన్నపూర్ణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది, జిల్లా కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ గండూరి రమేష్, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులయ అనంతుల కృపాకర్, భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు, కోశాధికారి చల్లా లక్ష్మికాంత్, రాచకొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో మాతృ మరణాలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి

*** జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి:కలెక్టర్ కార్యాలయంలోని మినీ మీటింగ్ హాల్‌లో బుధవారం జిల్లా స్థాయి మాతృ మరణాల సమీక్షా కమిటీ సమావేశం జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు, అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఇప్పటివరకు నమోదైన రెండు మాతృ మరణాలపై స్పెషలిస్ట్ వైద్యుల బృందం సమక్షంలో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సంభవించిన రెండు మాతృ మరణాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించడం జరిగింది. మాతృ మరణాలు సంభవించడం బాధాకరమని, ముఖ్యంగా నివారించదగిన మాతృ మరణాలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టేందుకు ఈ సమీక్ష ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. సమీక్షలో రూపొందించిన మినిట్స్ ఆఫ్ ది మీటింగ్‌ను జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు పంపించి, అందులో సూచించిన చర్యలను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో నివారించదగిన మాతృ మరణాలు సంభవించకుండా వైద్య, ఆరోగ్య శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మనోహర్ మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గర్భిణుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ, హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసులను ప్రారంభ దశలోనే గుర్తించి, అవసరమైన వైద్య సేవలు మరియు సకాలంలో రిఫరల్ సేవలు అందించాలని సూచించారు.ఈ సమావేశంలో డిడబ్ల్యుఓ శ్రీనివాస్, డే సిఈఓ సూర్యశ్రీరావు డిసిహెచ్ఎస్ సుమన్ కళ్యాణ్, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎంసిహెచ్ శ్రీలక్ష్మి, గైనకాలజిస్ట్ డా.సయ్యద్ అబిద్ అలీ,అనస్థీషియాలజిస్ట్ డా.వీణ,ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.ఎం.సాయి రమణి,జనరల్ మెడిసిన్ డా.ఉమామహేశ్వరి,సంబంధిత పీహెచ్ సిల వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మాతృ మరణాల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గణనాథుని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి, ప్రజాస్ఫూర్తి :బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో బుధవారం రెడ్డి యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మం డ పా న్ని భు వ న గి రి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోలి నరేందర్ రెడ్డి, PACS డైరెక్టర్ వనం శ్రీశైలం, ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ, యూత్ అసోసియేషన్ సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, వార్డు సభ్యులు రమేష్, బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

న్యూ ప్రశాంత్ నగర్ లో 52, వేల116 రూపాయలు పలికిన లడ్డూ



శేరిలింగంపల్లి, ప్రజాస్ఫూర్తి : శేర్లింగంపల్లి పరిధి మియాపూర్ న్యూ ప్రశాంత్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడికి 7రోజులు పాటు పూజలు నిర్వహించారు. నిమజ్జనం రోజున గణేష్ లడ్డూ వేలం పాట చేపట్టారు. ఈ లడ్డూను కాలనీ అధ్యక్షులు ఉదయ్ కుమార్ గౌడ్ 52వేల 116 రూపాయలకు కైవాసం చేసుకున్నారు. ప్రతి ఏటా సంప్రదాయంగా నిర్వహించే వేలం పాటలో లడ్డును కైవాసం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని ఉదయకుమార్ గౌడ్ తెలిపారు. లడ్డు వేలంలో పాడుకోవడం వల్ల మంచి జరుగుతుందని నమ్మకంతో ప్రతి ఒక్కరు ఆసక్తి చూపిస్తారని ఆయన అన్నారు.



ఆర్భాటాలు నచ్చవ్

పెళ్లి అనేది జీవితంలో తప్పనిసరి అనే సంప్రదాయ ఆలోచనతో తాను ఏకీభవించనని నటి శ్రుతి హాసన్ తెలిపింది. 40 ఏళ్ల వయసులోనూ సింగిల్‌గా ఉండడంపై తనకు ఎలాంటి అసౌకర్యం లేదని చెప్పింది. సోహా అలీఖాన్ పోడ్‌కాస్ట్‌లో పాల్గొన్న శ్రుతి.. పెళ్లి, భాగస్వామ్యం, మాతృత్వంపై తన అభిప్రాయాలను పంచుకుంది. 'నేను పెళ్లికి వ్యతిరేకం కాదు. నాకు కంపానియన్‌షిప్ అంటే ఇష్టం. అయితే పెళ్లి కోసం భారీగా ఖర్చు చేయడం, ఆర్భాటాలు చేయడం నచ్చదు' అని పేర్కొంది. పెళ్లి అనే చట్టపరమైన బంధం కంటే ఇద్దరు వ్యక్తులు ప్రతిరోజూ ఒకరినొకరు ఎంచుకోవడం తనకు ముఖ్యమని చెప్పింది. గతంలో ఓసారి పెళ్లికి దగ్గరగా వెళ్లినప్పటికీ.. పెళ్లి అనే ఆలోచన తనను భయపెట్టలేదని తెలిపింది. పెళ్లిళ్ల కోసం భారీగా ఖర్చు చేసే డబ్బును అవసరమైన వారికి దానం చేస్తే బాగుంటుందని సరదాగా వ్యాఖ్యానించింది. మాతృత్వంపైనా స్పందిస్తూ.. దత్తత తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని, తల్లిగా మారాలని కోరుకుంటున్నానని చెప్పింది. బయోలాజికల్‌గా తల్లి కావాలనే ఆలోచనను పరిశీలించాలనుకుంటున్నట్లు తెలిపింది.



ఒకేసారి ఓటీటీలోకి నయన్ సినిమాలు

నయనతార నటించిన రెండు సినిమాలు ఒకే రోజు ఓటీటీలోకి రానున్నాయా? ప్రస్తుతం ఇదే చర్చ నడుస్తోంది. ఇటీవల విడుదలైన 'టాక్సిక్', 'హాయ్' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయాయి. 'హాయ్'కు నయనతార నిర్మాతగానూ వ్యవహరించింది. ఈ మూవీని ఓటీటీ లైనప్‌లో భాగంగా స్ట్రీమింగ్ చేయనున్నట్లు జీ5 ఇప్పటికే ప్రకటించింది. సెప్టెంబర్ 25న స్ట్రీమింగ్‌కు వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. మరోవైపు గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో యశ్ హీరోగా తెరకెక్కిన 'టాక్సిక్' కూడా అదే రోజు జీ5లో స్ట్రీమింగ్ కానుందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇందులో నయనతార.. యశ్ సోదరి గంగ పాత్రలో కనిపించారు. ఈ మూవీ సైతం అదే రోజు నుంచి స్ట్రీమింగ్ అవుతుందని సమాచారం. అయితే, రెండు సినిమాల ఓటీటీ విడుదలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



మానసతో శర్వా రొమాన్స్

హీరో శర్వానంద్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం శ్రీను వైట్ల దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. 'జార్జ్ క్రిష్' అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రం శర్వానంద్–శ్రీను వైట్ల కాంబినేషన్‌లో వస్తున్న తొలి సినిమా కావడం విశేషం. సినిమాలో హీరోయిన్‌గా మానస వారణాసిని ఎంపిక చేసినట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఇటీవల 'కపుల్ ఫ్రెండ్లీ'తో విజయాన్ని అందుకున్న మానస.. శర్వానంద్‌కు జోడీగా కనిపించనుంది. సినిమాలో శర్వానంద్ ప్రేమికురాలిగా ఆమె పాత్ర పోషించబోతోంది. ప్రేమకథకు వినోదాన్ని జోడించి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రొమాంటిక్ ట్రాక్ కీలకంగా ఉంటుందని తెలుస్తోంది. మానస పాత్రకు కథలో మంచి ప్రాధాన్యం ఉంటుందని చిత్ర యూనిట్

ప్రశాంతతే ముఖ్యం ఐశ్వర్య లక్ష్మి

సోషల్ మీడియాకు దూరంగా ఉంటే ఆదాయం తగ్గుతుందని తెలిసినా మానసిక ప్రశాంతతకే ప్రాధాన్యం ఇస్తున్నానని మలయాళీ నటి ఐశ్వర్య లక్ష్మి తెలిపింది. గతేడాది ఇన్‌స్టాగ్రామ్‌కు గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన నిర్ణయానికి గల కారణాన్ని వెల్లడించింది. తన పీఆర్ టీమ్, మేనేజర్లు ఇన్‌స్టాగ్రామ్‌లోకి రావాలని సూచించారని ఐశ్వర్య చెప్పింది. సోషల్ మీడియాలో లేకపోవడంతో ఆదాయం తగ్గే అవకాశం ఉందని చెప్పినప్పటికీ.. తాను మాత్రం డబ్బు కంటే ప్రశాంతతకే విలువ ఇచ్చానని పేర్కొంది. విష పూరితమైన కామెంట్స్, ట్రోలింగ్ తనను ఒత్తిడికి గురిచేసేవని తెలిపింది. దాని నుంచి బయటకు వచ్చిన తర్వాత మరింత ప్రశాంతంగా, హాయిగా ఉంటున్నానని చెప్పింది. ప్రస్తుతం మళ్లీ ఇన్‌స్టాగ్రామ్‌లోకి వచ్చే ఆలోచన లేదని స్పష్టం చేసింది. ఐశ్వర్య లక్ష్మి ప్రస్తుతం తెలుగులో సాయిధరమ్ తేజ్ హీరోగా నటిస్తున్న 'సంబరాల ఏటిగట్టు'లో కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రం 2027 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది.

విషమైనా ఇవ్వండి!

రేణుకాస్వామి హత్య కేసులో నిందితురాలు పవిత్ర గౌడ జైల్లో తనను వేధి స్తున్నారని కోర్టుకు తెలిపింది. పరప్పన అగ్రహార జైలులో నైజీరియా మహిళా ఖైదీలు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. 'వేధింపులు ఆగడం లేదు.. నాకు విషం ఇవ్వండి' అంటూ పవిత్ర ఆవేదన వ్యక్తం చేసిన ట్లు తెలిపారు. తనను ప్రత్యేక బ్యారక్‌కు తరలించాలని ఆమె కోరినట్లు చెప్పారు. ఇప్పటికే ఏడాదికిపైగా జైల్లో ఉన్నందున, కేసులో ఎక్కువ మంది సాక్షుల విచారణ పూర్తయిన నేపథ్యంలో బెయిల్ ఇవ్వాలని పవిత్ర తరఫు న్యాయవాదులు కోరారు. అయితే 60 మంది సాక్షుల విచారణ పూర్తయ్యే వరకు బెయిల్ ఇవ్వకూడదని సుప్రీంకోర్టు ఆదేశించిందని ప్రాసిక్యూషన్ వాదించింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు బెయిల్ పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది. అభిమాని రేణుకస్వామి హత్య కేసులో కన్నడ ప్రముఖ నటుడు దర్శన్‌తో పాటు పవిత్ర గౌడ



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.